నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
ఆదివారం | జనవరి 19, 2025 | www.navatelangana.com

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



నవతెలంగాణ- మహబూబ్‌నగర్
3 రోజులపాటు జరుగుతున్న తెలంగాణ సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు కోరారు.శనివారం సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో రాష్ట్ర మహాసభల గోడ పత్రికలు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రాములు, సీనియర్ నాయకులు ఆర్ రామ్ రెడ్డి ,కలమంద రామదాస్ ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లె గోపాల్, నల్లవెల్లి కురుమూర్తి, జిల్లా కమిటీ సభ్యులు బి చంద్రకాంత్, కడియాల మోహన్, ప్రశాంత్ విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ. రాములు మాట్లాడుతూ ఈనెల 25వ తేదీన తెలంగాణ సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మధ్యాహ్నం 2 గంటలకు బహిరంగ సభ జరగబోతుందన్నారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా పొలిటి బ్యూరో సభ్యులు బృందాకారత్, బీవి రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తదితరులు బహిరంగ సభలో ఉపన్యాసిస్తారని తెలిపారు. ,26, 27 ,28 తేదీల్లో ప్రతినిధుల మహాసభలు జరగనున్నాయని తెలిపారు.ఈ బహిరంగ సభకు అభిమానులు, అభ్యుదయవాదులు, సభ్యులు, సానుభూతిపరులు హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు

ఇంటర్ విద్యార్థిని అనుమానాస్పద మృతి

నవతెలంగాణ- నవాబ్ పేట
మండల పరిధిలోని కొల్లూరు గ్రామానికి చెందిన శ్రీజ 17 సంవత్సరాలు తన తల్లి సుగుణమ్మ అన్న శ్రీహరితో కలిసి మేనమామ అయిన సాయిబాబా ఊరైన కాకర్జాల గ్రామానికి సంక్రాంతి పండుగ సందర్భంగా గత 14వ తేదీన వెళ్ళగా 17వ తేదీన శ్రీజకు అక్కడ పరిసర ప్రాంతాల్లో ఏదో గుర్తు తెలియని విషపు పురుగు కుట్టిందదన్నారు. అది గమనించిన శ్రీజ కుటుంబ సభ్యులకు తెలుపగా నీరసంగా ఉందని తెలిపడంతో వెంటనే చికిత్స కోసం జిల్లా ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ శనివారం 4:30ప్రాంతంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ సభ్యులు పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

ఘనంగా రామారావు వర్ధంతి



నవతెలంగాణ -హన్వాడ
మండల కేంద్రం లో నందమూరి తారకరామారావు 29వ వర్ధంతిని మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు ఎండీ ఖాసీం ఆధ్వర్యంలో నిర్వహించారు ముందుగా ఆయన చిత్ర పటానికి పూలమాల లు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు కూడు, గుడ్డ గూడు 2రూపాయలకు కిలో బియ్యం అందించిన ఘనత నందమూరి తారకరామారావుది కొనియాడారు.కార్యక్రమంలో తిరుపతయ్య సిరాజ్ పెంటయ్య పలువురు పాల్గొన్నారు.

నాటు కోళ్లు పంపిణీ



నవతెలంగాణ-హన్వాడ
మండల పరిధిలోని ఇబ్రహీంబాద్ నాగినోనిపల్లి గ్రామాలలో ఐసీఐసీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాటు కోళ్లని పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ డెవలప్ మెంట్ అధికారి ప్రకాష్ మాట్లాడుతూ ఒంటరి మహిళలకు ఇవ్వడం జరుగుతుందన్నారు.2నెలలు పెంచుకుంటే ఒక్కొక్కటి మూడు కిలోలు అవుతుంది అని అన్నారు వీటి వల్ల ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం ఉంటుంది అని అన్నారు రానున్న రోజుల్లో మరిన్ని పథకాలు పేదలకు అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ కోఆర్డినేటర్ కిష్టయ్య మహిళలు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం

- జేకే ట్రస్ట్ చైర్మన్ నర్సింహ చారి సుధాకర్ చారి ఆధ్వర్యంలో ఐదురోజుల పాటు క్రికెట్ పోటీలు

- 465 మంది మహిళలు హాజరు

నవతెలంగాణ నవాబ్ పేట
గత ఐదు రోజులుగా సంక్రాంతి పండుగ పురస్కరించుకొని జేకే ట్రస్ట్ చైర్మన్ నర్సింహ చారి సుధాకర్ చారి ఆధ్వర్యంలో ఐదురోజుల పాటు క్రికెట్ పోటీలను నిర్వహించి బహుమతులను అందజేయడమే కాకుండా మహిళా నైపుణ్యాలను వెలికితీసేందుకు మండల కేంద్రంలోని ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఇంటి ముందు వేసిన ముగ్గుల పోటీలు నిర్వహించి అందులో ఐదు కీలక బహుమతులు ప్రదానం చేయడంతో పాటు మరో 465 మంది మహిళలకు తమ ఫోటోలను ప్రొజెక్టర్ ద్వారా చూపిస్తూ ఫోటోతో పాటు బహుమతుల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మొదటి బహుమతి 56 గ్రాముల వెండి పంచపాలి కోడిగంటి ప్రతిభ /వీరేష్ పత్రిక విలేఖరి రెండవ బహుమతి 36 గ్రాముల వెండి పంచపాలి జుంటుపల్లి అమృత/మహేష్ మూడవ బహుమతి 32 గ్రాములు వెండి దీపాలు బొక్క లక్ష్మమ్మ/బొక్క బాలయ్య నాలుగవ బహుమతి 23 గ్రాముల వెండి దీపాలు,చెక్కలి లలిత/ జానకి రాములు ఐదవ బహుమతి 16 గ్రాముల వెండి దీపాలు రావుల శిరీష/కేశవులు గెలుపొందారని వారికి బహుమతులు ప్రదానం చేశామని,60 మెంబర్స్ కు సిల్వర్ పెద్ద ఫోటో ఫ్రేములు ,100 మెంబర్స్ కు ల్వర్ ఫోటో ఫ్రేములు,135 మెంబర్స్ కు చీరలు ,35 నెంబర్స్ కు హాట్ బాక్సులు,110 మెంబర్స్ కు స్టీలు టిఫిన్ బాక్సులు ట్రస్ట్ ఆధ్వర్యంలో అందించారు.కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్లు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కోర్టులలోని బాధితులకు న్యాయం జరిగేలా కృషి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్
వివిధ కేసులలో కోర్టు లో విచారణ ఎదుర్కొంటున్న బాధితులకు న్యాయం జరిగేలా పోలీస్ శాఖ కోర్టు డ్యూటీ అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ డి. జానకి తెలిపారు. శనివారం మహబూబ్ నగర్ పోలీసు ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ కోర్టు డ్యూటీ అధికారులు, కోర్టు లైజన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేసుల విచారణలో పారదర్శకత, వేగం, న్యాయ ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చిం చారు. అలాగే, కోర్టు సంబంధిత రికార్డుల నిర్వహణ, సమన్లు, వారంట్లు అమలు చేయడం, మరియు కేసులపై సమయానికి నివేదికలు సమర్పించడం వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించాలని ఆదేశించారు. జిల్లా పోలీసుల పనితీరును మెరుగుపరచడానికి అవసరమైన మార్గదర్శకాలు సలహాలను ఈ సమీక్ష సమావేశంలో వివరించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, రమణా రెడ్డి, వర్టికల్ , సుదర్శన్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రైతు భరోసాకు సర్వే

- సాగు యోగ్యమైన భూములను పరిశీలిస్తున్న అధికారులు
- నాలా కన్వెన్షన్ పరిశ్రమలు రహదారులపై దృష్టి
- 25లోపు నివేదిక

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి
రైతు భరోసా పథకం కింద రైతులకు పెట్టుబడి సాయాన్ని అందించేందుకు ప్రభుత్వం సర్వం సిద్ధం చేస్తోంది. ప్రధానంగా నాలా కన్వెన్షన్ అయిన భూములు నాన్ అగ్రికల్చరల్ ల్యాండ్ జాతీయ రహదారులు పెట్రోలు బంకులు డీటీసీపీ లేఅవుట్లు ప్లాట్ల కోసం తయారుచేసిన వెంచర్లు రహదారి భూములు పరిశ్రమలు గోదాములు మైనింగ్ ల్యాండ్ వీటితోపాటు రాళ్ల రప్పలు కొండలు ఉన్న భూములకు రైతు భరోసా ఇవ్వడానికి వీలులేదని ప్రభుత్వం చెబుతున్నది. ముఖ్యంగా వివిధ ప్రాజెక్టు కింద సేకరించిన భూములకు సైతం రైతు భరోసా ఇవ్వకుండా నిరోధించే అవకాశాలున్నాయి. కల్వకుర్తి నియోజకవర్గం గుండాల గ్రామంలో 1760 ఎకరాల సాగు భూమి ఉంది. బొల్లంపల్లి గ్రామ పరిధిలో 3072 ఎకరాల సాగుభూమి ఉంది. ఇప్పటికే ప్రాథమిక సమాచారం మేరకు ఈ రెండు గ్రామాలల్లో 10 శాతం భూములకు రైతు భరోసా వచ్చే అవకాశాలు లేవు.

రేషన్‌కార్డుల దరఖాస్తుల సర్వే
రైతుభరోసా సర్వే బృందాలు గ్రామాలకు వెళ్లిన సమయంలోనే రెవెన్యూ అధికారులు రేషన్‌కార్డుల దరఖాస్తులను కూడా పరిశీలిస్తున్నారు. మున్సిపాలిటీల్లో మున్సిపల్, రెవెన్యూ అధికారులు గత ప్రజాపాలనలో రేషన్‌కార్డుల కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలన చేపడుతున్నారు.







వ్యవసాయయోగ్యమైన భూములను గుర్తేంచుందుకు రెవెన్యూ మిగతా ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారుల చేత బందాలను ఏర్పాటు చేశారు. ఒక్కో టీంలో వ్యవసాయ విస్తరణ అధికారితోపాటు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ లేదా రెవెన్యూశాఖకు చెందిన సీనియర్, జూనియర్ అసిస్టెంట్ సభ్యులుగా ఉన్నారు. 20లోగా వీరు సర్వేను పూర్తి చేస్తారు.తొలి రోజైన గురువారం నుంచి సోమవారం దాకా గ్రామాల్లో సర్వే సర్వే కొనసాగుతుంది.నాగర్ కర్నూల్ జిల్లాలో ఐదు లక్షల 62,299 ఎకరాల సాగు భమి ఉంది. నారాయణపేట జిల్లాలో4 4,64, 440 ఎకరాలు, గద్వాల జిల్లాలో 3 లక్షల 40 వేల 677 ఎకరాలు, మహబూబ్‌నగర్ లో రెండు లక్షల 35,250 సాగుభూమి ఉంది. వనపర్తి జిల్లాలో 2,78, 601 ఉంది.తాజాగా చేస్తున్న సర్వేలో 10 శాతానికి పైగానే భూములను తొలగించే అవకాశాలున్నాయి.

ఇందిరమ్మ ఇళ్ల పథకం
ఇందిరమ్మ ఇళ్ల కోసం జిల్లావ్యాప్తంగా మహబూబ్‌నగర్ జిల్లాలో 63 441 మంది లబ్ధిదారులు నాగర్ ర్నూల్ జిల్లాలో 5,,0232 మంది, గద్వాల జిల్లాలో 27 165, వనపర్తి జిల్లాలో 33, 309 నారాయణపేట జిల్లాలో 40581 మంది ఇందిర మహిళ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఒక్కో ఇంటికి ఐదు లక్షలు రుణ సహాయం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మలివిడతల్లో సొంత భూమి ఉన్నవారికి ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. గ్రామాలల్లో మున్సిపాలిటీలలో సభలు నిర్వహించి లబ్దారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభమవుతుంది.

రైతు భరోసా పథకం కింద రైతులకు పెట్టుబడి సాయాన్ని అందించేందుకు ప్రభుత్వం సర్వం సిద్ధం చేస్తోంది.ఈనెల 26 నుంచి రైతుల ఖాతాల్లో డబ్బు జమచేయాలని నిర్ణయించిన ప్రభుత్వం ఇప్పటికే మార్గదర్శకాలను జారీ చేసింది.గురువారం నుంచి 20వ తేదీ వరకు వ్యవసాయ భూములను గుర్తించేందుకు రెవెన్యూ,వ్యవసాయాధికారులతో కూడిన బందాలు సర్వే నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. ఈ సర్వేలో సాగుకు యోగ్యంగా లేని భూములు, గహాలు నిర్మించుకున్న భూములు, లేఅవుట్లుగా మారిన భూములు, కమర్షియల్ అవసరాలకు వినియోగిస్తున్న భూములు,నాలా కన్వర్షన్ అయిన భూములు, ప్రభుత్వం సేకరించిన భూములను గుర్తిస్తారు. వాటిని రైతు భరోసా సాయాన్ని పొందే జాబితా నుంచి తొలగిస్తారరు. సర్వే అనంతరం గ్రామాల్లో ఈ భూముల వివరాలను ప్రజల సమక్షంలో ప్రకటిస్తారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందేది ఎందరికో..?



భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ప్రతి యేటా 12వేల రూపాయల ఆర్థిక సాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకం ఈనెల 26 నుంచే అమల్లోకి రానున్నది. ఉపాధి హామీ జాబ్‌కార్డుల ఆధారంగా వ్యవ సాయ కూలీ కుటుంబాలను గుర్తించనున్నారు. జిల్లాలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 11,14,525 జాబ్‌కార్డులు జారీ చేశారు.ఈ కార్డుల్లో 423790 ల మంది కూలీలు ఉపాధి కోసం నమోదు చేసుకున్నారు. జిల్లాలో 10 వేల జాబ్‌కార్డులు మాత్రమే యాక్టివ్‌గా ఉన్నాయి. లక్ష మంది కూలీలు ఈకార్డుల ద్వారా పనులు చేసి ఉపాధి పొందుతున్నారు.ఏడాదిలో కనీసం 20 రోజులు ఉపాధి హామీ పనులకు హాజరై ఉన్న వారిని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం లబ్ధిదారులుగా ఎంపిక చేస్తారు.జిల్లాలో 20 రోజులపాటు ఉపాధి హామీ పనులు చేసిన కుటుంబాలు చాలా తక్కువగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు.ఈ జాబ్‌కార్డుల కుటుంబాలకు వ్యవసాయ భూమి ఉందా.. లేదా.. అన్నది పరిశీలించి, అందులో భూమిలేని వారిని అర్హులుగా గుర్తించనున్నారు.

హేమాజీపూర్ చెరువు పై మత్స్యకారులకే హక్కు

- 40 ఏళ్ల గొడవను పరిష్కరించిన ఏడి



నవతెలంగాణ -మహబూబ్ నగర్
మహబూబ్ నగర్ జిల్లా బాలానగర్ మండలం హేమాజీపూర్ చెరువు లో చేపలు పట్టుకునే హక్కు మత్స్యకారులకి ఉందని జిల్లా మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాధా రోహిణి తెలిపారు. శనివారం జిల్లా మత్స్య శాఖ సహకార సంఘం అధ్యక్షులు గంజి ఆంజనేయులు సమక్షంలో ఆ గ్రామానికి చెందిన మత్స్యకారులు, ఎస్సీ కులస్తుల మధ్య గత కొన్ని ఏండ్లుగా గా చెరువు పై హక్కు విషయంలో జరుగుతున్న గొడవకు పరిష్కారం లభించింది. జిల్లా అధికారులు, మత్స్య సహకార సంఘం సభ్యుల మధ్య జిల్లా కార్యాలయంలో రెండు కూర్చున్న బెట్టి జరుగుతున్న గొడవ ఇతర అంశాలపై కులం కుశంగా చర్చించి జీవో నెంబర్ 98 ప్రకారం ఎస్సీ కులస్తులు చెరువు పై అడుగుతున్న హక్కు చట్ట విరుద్ధమని జిల్లా అధికారులు తేల్చినట్లు జిల్లా అధ్యక్షులు గంజి ఆంజనేయులు తెలిపారు. ఏడు నెలల క్రితం మత్స్యకారులు చెరువులో చేపలు పడుతుండగా ఆ గ్రామానికి చెందిన ఎస్సీ కులస్తులు వచ్చి గొడవ చేయగా అప్పటి పోలీస్ అధికారులు ఫిర్యాదులు స్వీకరించి ఇరువర్గాల మధ్య రాజీ కుదిరించి, చెరువు పై మత్స్యకారులకే హక్కు ఉంటుందని చెప్పిన ఎస్సీ కులస్తులు వినలేదని జిల్లా అధ్యక్షులు గంజి ఆంజనేయులు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఎస్సీ కులస్తులు ఫిర్యాదు చేస్తే కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా మత్స్యశాఖ అధికారులు సంఘం సభ్యులు చెరువులపై హక్కులు చట్టం ఏం చెబుతుంది అన్ని విషయాలను వివరించారు. చెరువులు ఉన్నచోట మత్స్యకారులు లేని చోట మాత్రమే ఇతర కులస్తులు పట్టుకుని అక్కు ఉంటుందని వారికి వివరించారు. చట్టం ప్రకారం ఇక మీదట ఆ గ్రామానికి చెందిన ఎస్సీ కులస్తులు చెరువు దగ్గరికి వెళ్లొద్దని మళ్లీ గొడవ చేస్తే చట్టం ప్రకారం కేసులు నమోదు చేయాల్సి వస్తుందని జిల్లా అధికారిని వారిని హెచ్చరించారు. చట్టం ప్రకారం 100% మత్స్యకారులకి హక్కు ఉంటుందని ఎస్సీ కులస్తులకు జిల్లా అధికారి రాతపూర్వకంగా రాసి ఇచ్చారు. 40 ఏళ్ల పంచాయతీకి పరిష్కారం చూపించిన జిల్లా మత్స్యశాఖ అధ్యక్షులు గంజి ఆంజనేయులుకు జిల్లా అధికారులకు ఆ గ్రామ మత్స్య సహకార సంఘం సభ్యులు మాజీ ఇన్చార్జి సర్పంచ్ నగేష్, సంఘం అధ్యక్షులు యాదగిరి, ఉపాధ్యక్షులు మల్లేష్, సాయిల్ , మల్లయ్య మరియు గ్రామ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు.

మన్యంకొండను బ్రహ్మాండంగా అభివృద్ధి చేద్దాం: ఎమ్మెల్యే



నవ తెలంగాణ- మహబూబ్ నగర్
పేదల తిరుపతిగా పేరుగాంచిన మన్నెంకొండ దేవస్థానాన్ని అద్భుతంగా అభివృద్ధి చేద్దామని యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మహబూబ్ నగర్ నియోజకవర్గం లోని మన్యం కొండ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి పాలకమండలి నూతన సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవంతుని సేవ లభించడం ఇది పూర్వ జన్మ సుకృతం అని, భగవంతునికి చేరువగా చేరి సేవ చేసుకొనే అవకాశం చాలా అరుదుగా మాత్రమే లభిస్తుం దన్నారు. మన్యం కొండ దేవస్థానాన్ని బ్రహ్మాండంగా అభివృద్ధి చేసుకుందామని, ఉత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని రకాల వసతులు కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ దేవాలయ విశిష్టత తెలుసునని, అందుకే దేవాలయ అభివృద్ధికై ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. భక్తులకు అధునాతన సౌకర్యాలు ఏమి కావాలో వాటిని గుర్తించి అందించే దిశగా ముందుకు సాగుతున్నామని ఆయన స్పష్టం చేశారు. మన్యం కొండ జాతరకు వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తారని, కాబట్టి భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా సౌక ర్యాలు కల్పించాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మన్యం కొండ దేవస్థానం వారి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అంతకుముందు పూర్ణకుంభంతో ఎమ్మెల్యే ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. స్వామి వారికి ప్రత్యేక నిర్వహించారు, ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ అలహరి మధుసూదన్ చారి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ , మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి , వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లు అనిల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, ఆస్పత్రి డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేందర్, మన్యంకొండ దేవస్థానం పాలక మండలి సభ్యులు, కాంగ్రెస్ మండల ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ కార్డుల సర్వేను అడ్డుకున్న గ్రామస్తులు





నవ తెలంగాణ మిడ్జిల్
ప్రజా పలనలో ఇండ్లు రేషన్ కార్డుల కోసం వందమంది దరఖాస్తు చేసుకుంటే 18 మందికి రేషన్ కార్డులు ఎలా వస్తాయని మండలంలోని వాడ్యాల్ గ్రామంలో ప్రజా పాలన దరఖాస్తులు పరిశీలనకు వచ్చిన తహసీల్దార్ ను కాంగ్రెస్, బిఆర్ఎస్, నాయకులు గ్రామస్తులు అడ్డుకున్నారు. ప్రజా పాలనలో గ్రామ పంచాయతీలో 100 కుటుంబాలు రేషన్ కార్డుల కోసం, దరఖాస్తు చేసుకుంటే అనర్హులకు ఎలా వస్తాయని అధికారులను నిలదీశారు. పది సంవత్స రాల నుంచి రేషన్ కార్డు కోసం కార్యాలయం చుట్టు, మీ సేవలో చుట్టు తిరిగి తిరిగి అలసిపోయినామని ఆవేదన వ్యక్తం చేశారు.అర్హులకు రాకుండా అనరులకు ఎవరు మంజూరు చేయించారని అధికారులను ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగ ఉన్నవారికి రేషన్ కార్డు ఎలా మంజూరు చేస్తారని, ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చిన రేషన్ కార్డులు అన్ని రద్దు చేయాలన్నారు. గ్రామంలో అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేసే వరకు కొత్త కార్డులు ఒక్కటి కూడా ఇవ్వలేదని తెలిపారు. 10 సంవత్సరాల నుంచి కొత్త రేషన్ కార్డులు లేక మాకు ప్రభుత్వ నుంచి సంక్షేమ పథకాలు అందడం లేదని అన్నారు. రాజకీయాల కతీతంగా ప్రజా పాలనలో దరఖాలు చేసుకున్న అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు.తహసీల్దార్ యూపీ రాజ్ మాట్లాడుతూ, 18 రేషన్ కార్డులు కోసం దరఖాస్తులు చేసుకున్నారని వారి దరఖాస్తులను పరిశీలి స్తామని అర్హులు కాకుంటే రద్దు చేస్తామని చెప్పారు. ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. ప్రజలు ఎవరు కూడా ఆందోళన చెందదని సూచించారు. గ్రామంలో ఎంత మంది రేషన్ కార్డులకు అర్హులు అయితారు అందరికీ మంజూరు చేయ విధంగా జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. గ్రామ సభలో గ్రామంలో ఎన్ని రేషన్ కార్డులు కావాలో తీర్మానం చేసిస్తే జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో రేషన్ కార్డుల సర్వే చేయకుండా తహసీల్దార్ వెనదిరిగి పోయారు. అనంతరం రైతు భరోసాకు, భూ రికార్డులను పరిశీలించారు, గ్రామంలో ఉన్న ఫంక్షన్ హాల్, రైస్ మిల్ కోళ్ల ఫారాలను పరిశీలించారు. మండలం లోని కంచనపల్లి ,బైరంపల్లి, మున్నూరు, కొత్తూరు గ్రామాలలో, సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, ఎంపీడీవో గీతాంజలి, ఏవో సిద్ధార్థ, మండల శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-గండీడ్
మండలంలోని బాలుర ఉన్నత పాఠశాలలో టీఎస్ యూటీఎఫ్ 2025 నూతన క్యాలెండర్, డైరీ మండల విద్యాధికారి ఆర్.జనార్ధన్ శనివారం ఆవిష్కరించారు.ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం యూటీఎఫ్ ఎప్పుడు ముందంజలో ఉంటుందన్నారు. కార్యక్రమంలో అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు గంట శ్రీనివాస్, పగిడ్యాల్ బోరు కృష్ణయ్య,ఉపాధ్యక్షులు శ్రీనివాస్, సుజాత, కోశాధికారి ఏ.గోవింద్, ఉపాధ్యాయులు ఎల్. ఎఫ్.ఎల్. హెడ్మాస్టర్ సేవియా నాయక్ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కృష్ణవేణి పవర్, తిరుపతమ్మ,ప్రశాంత్ కుమార్,మల్లికార్జున్‌ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పథకాలను అమలుకు పకడ్బందీగా పరిశీలన



- తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో జయరాం నాయక్

నవతెలంగాణ- నవాబ్‌పేట
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీల అమలులో భాగంగా నాలుగు సంక్షేమ పథకాలు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇళ్ల రేషన్ కార్డుల జారీ అనే నాలుగు పథకాలను అమలు చేసేందుకు పకడ్బందీగా అమలు చేయాలని నాలుగు రోజుల పాటు జరిగే పలు గ్రామాల్లోని గ్రామ పంచాయతీ కార్యాలయాలలో మూడో రోజు శనివారం ఏర్పాటు చేసిన గ్రామ సభలకు సంబంధించిన ప్రత్యేక కమిటీ ల అధికారులు లబ్ధిదారుల దరఖాస్తులను పరిశీలించారు.

ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాసులు దేపల్లి చౌడూర్, ఎంపీడీవో జయరాం నాయక్ చెన్నారెడ్డి పల్లి దొడ్డిపల్లి, ఎంపీఓ బద్రునాయక్ మరికల్ పుర్సంపల్లి, డిప్యూటీ తహశీల్దార్ గాయత్రీ కొండాపూర్ దర్పల్లి వ్యవసాయ అధికారి కృష్ణ కిషోర్ మల్కాపురం పుట్టోనిపల్లి తాండా ఐసీడీఎస్ సూపర్ వైజర్ రాజరాజేశ్వరీ జంగమయ్యపల్లి అమ్మాపూర్ ఏపీఓ జ్యోతి సిద్దోటం కాకర్ల పహాడ్ గ్రామ పంచాయతీలలో విజయవంతం చేశామని తెలిపారు. కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీల సభ్యులు, మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

2

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

వనపర్తి

ఆదివారం | జనవరి 19. 2025 | www.navatelangana.com

రైతు సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరణ

నవ తెలంగాణ- వనపర్తి రూరల్



రైతు సంఘం 2025 క్యాలెండర్ ను వన పర్తి శాసనసభ్యులు తుడిమేఘా రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఇప్పుడున్న ప్రభుత్వం రైతుల సంక్షేమా నికి కట్టుబడి ఉందన్నారు. రైతులకు ఇచ్చిన హామీలు అన్ని అమలు చేస్తామని, ఇది రైతు ప్రభుత్వ మన్నారు. రైతు సంఘం రాష్ట్ర నాయ కులు ఎండి జబ్బర్ రైతుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి.బాల్ రెడ్డి పరమేశ్వర చారి, జిల్లా ఉపాధ్యక్షులు దేవేందర్ తదితరులు ఉన్నారు

సంక్షేమ పథకాల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి:కలెక్టర్



నవతెలంగాణ- వీపనగండ్ల

సంక్షేమ పథకాల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శనివారం మండల తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.కార్యాలయంలో తహసీల్దార్, ఎంపీడీవో, కార్యాలయ అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వం 26వ తేదీ నుంచి ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా సంక్షేమ పథకాల అమలు చేయడం జరుగుతుందని అర్హులైన వారందరినీ పకడ్బందీగా సర్వే చేసి గుర్తించాలన్నారు అనంతరం గోవర్ధనగిరి గ్రామానికి చేరుకొని సంక్షేమ పథకాల సర్వే పై ఏ విధంగా చేస్తున్నారు వివరాలను అడిగి తెలుసుకుని ఆరా తీశారు. క్షేత్రస్థాయిలో అధికారులు రైతు భరోసా పై సాగుయ్య భూములు సాగుకుని భూములు ఈ విధంగా గుర్తించడం జరుగుతుందని అడిగి తెలుసుకున్నారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందాలను అనరులకు ఎంపిక చేస్తే సంబంధిత శాఖ అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి లక్ష్మప్ప, తహసీల్దార్ వరలక్ష్మి డిప్యూటీ తహసీల్దార్ కృష్ణమూర్తి మండల వ్యవసాయ శాఖ అధికారి డా కె శ్వర్ గౌడ్, ఏ ఈ ఓ లు పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పానగల్ : మండల కేంద్రంలోని శనివారం మండల తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.కార్యాలయంలో అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వం 26వ తేదీ నుంచి ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా సంక్షేమ పథకాల అమలు చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన వారందరినీ పకడ్బందీగా సర్వే చేసి గుర్తించాలన్నారు. అనంతరం గోవర్ధనగిరి గ్రామానికి చేరుకొని సంక్షేమ పథకాల సర్వే పై ఏ విధంగా చేస్తున్నారు వివరాలను అడిగి తెలుసుకుని ఆరా తీశారు. క్షేత్రస్థాయిలో అధికారులు రైతు భరోసా పై సాగుయ్య భూములు సాగుకుని భూములు ఈ విధంగా గుర్తించడం జరుగుతుందని అడిగి



తెలుసుకున్నారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సత్యనారాయణ రెడ్డి డిప్యూటీ తాసిల్దార్ కృష్ణమూర్తి మండల వ్యవసాయ శాఖ అధికారులు, ఏఈఓ లు పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ -ఆత్మకూరు

అమరచింత పట్టణంలో శనివారం సిపిఐ(ఎం) రాష్ట్ర మహాసభల పోస్టర్ ను ఆ పార్టీ నాయకులు విడుదల చేశారు.ఈ సందర్భంగా పార్టీ మండల నాయకులు బి వెంకటేష్, ఆర్యన్ రమేష్ అజయ్ మాట్లాడుతూ సీపీఐ(ఎం)తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలు జనవరి 25,26,27,28 తేదీలలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయి మహాసభల సూచికంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పోస్టర్ రిలీజ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జనవరి 25వ తేదీన సంగారెడ్డి ప్రాంతంలో పెద్ద ఎత్తున ప్రజా ప్రదర్శన బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ యొక్క మహాసభలకు ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకరత్ ,బీవీ రాఘవులు ,తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, మిగతా రాష్ట్ర నాయకులు హజరు కానున్నట్టు తెలిపారు. సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్రంలో మూడు సంవత్సరాల కాలంలో జరిగిన ఉద్యమాలను సమీక్షించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవడానికి ఈ నాలుగు రోజులపాటు ప్రజా సమస్యలు చర్చించస్తారని తెలిపారు. అసంఘటిత కార్మికుల సమస్యలు చర్చించి కార్యాచరణ రూపొందించి భవిష్యత్తు ఉద్యమాలని నిర్మించడానికి ఈ మహాసభలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు నరసింహ, బుచ్చన్న, శ్యాంసుందర్ ,కరుణాకర్, వెంకటేష్, ప్రభాకర్ విజయ్, సుజ్ఞానం,ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

రైతు భీమా చెక్కుందజేత



నవ తెలంగాణ- పెబ్బేరు

మండలంలోని బున్యాధిపూర్ గ్రామానికి చెందిన శ్యామ్ సుందర్ వాళ్ళ అమ్మ సువర్ణ చనిపోయారని మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ సాగర్ తెలిపారు. అందుకు గాను వాళ్ళ కొడుకు కు తెలంగాణ రాష్ట్రకాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు బీమా కింద వారి కుటుంబానికి 5లక్షల రూపాయల చెక్కును శనివారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబానికి అందజేశారు.బాధిత కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ ప్రమోదిని, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్, సాగర్ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, నాయకులు యుగంధర్ రెడ్డి, శ్రీహరి, బీరం రాజశేఖర్ రెడ్డి ,రాజా గౌడ్, శ్యాంసుందర్ ,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష



నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో శనివారం ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలర ఉన్నత పాఠశాల యందు నవోదయ ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షకు పట్టణంలో ఒక సెంటర్ ఏర్పాటు చేయడం జరిగింది. తెలుగు ఇంగ్లీష్ రెండు మీడియాలలో పరీక్ష నిర్వహించారు. ఇట్టి పరీక్షలు మొత్తం 186 విద్యార్థులకు గాను 28 గురు విద్యార్థులు గైరాజరైనట్లు సంబైత అధికారులు తెలియజేశారు. పరీక్షకు ఎస్ఐ నరేందర్ బందోబస్తు నిర్వహించారు.

ఆత్మకూరులో గుర్తుతెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో శనివారం ఒక మగ మనిషి గుర్తుతెలియని వ్యక్తి చనిపోయినట్లు ఎస్సై నరేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇటు వ్యక్తి 40 నుంచి 45 వయసు ఉంటుందని, మృతదేహాన్ని ఆత్మకూరు పోస్టుమార్టం గదిలో వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు . వివరాలకు ఎస్ఐ నెంబర్. 8712670631 సంప్రదించాలని కోరారు.

ఆన్‌లైన్ మోసంలో మరో నలుగురికీ రిమాండ్



నవతెలంగాణ -వనపర్తి రూరల్

దని యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో జనవరి 6లో ఏడుగురు నిందితులను రిమాండ్ పంపడం జరిగిందని, ఈ కేసులో వారు తెలిపిన వివరాల మేరకు శనివారం మరో నలుగురు ని రిమాండ్ కు పంపియడం జరిగిందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఒక ప్రకటనలో తెలిపారు. గగనం ప్రకాష్ కుమార్ తండ్రి మన్యం, గోపాల్పేట మండలం నర్సింగయ్య పల్లి గ్రామం, చీరల రవి సాగర్ తండ్రి నరసింహ, లక్ష్మీ నరసింహ కాలనీ వనపర్తి, గుంటి రాజశేఖర్ తండ్రి సత్యనారాయణ, సాయినగర్ వనపర్తి, ఎవర్ల సాయికుమార్ తండ్రి పాండురంగయ్య వెంగళరావు కాలనీ వాసి అని తెలిపారు.

ఘనంగా చిన్నారి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని అజ్జకోలు గ్రామానికి చెందిన మండల సీపీఐ(ఎం) నాయకులు, మాజీ వార్డు సభ్యులు కోటకొండ చెన్నయ్య కూతురు కోటకొండ చందన జన్మదిన వేడుకలను కుటుంబ సభ్యులు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల సీపీఐ(ఎం) నాయకులు,ఆయా పార్టీల నాయకులు,చిన్నారులు కేకను చిన్నారి చందనతో కట్ చేయించారు.అనంతరం శుభాకాంక్షలు తెలియజేసి చిన్నారిని ఆశీర్వదించారు.కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వెంకట్రాములు, మండల కాంగ్రెస్ నాయకులు తోకల రవి,శ్రీనివాసులు, సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి మని వర్ధన్,రిపోర్టర్ పల్లెపాగ విజయ్, గ్రామ పెద్దలు,చిన్నారులు పాల్గొన్నారు.



అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- మరి కొద్దిరోజుల్లో పెబ్బేరు మున్సిపాలిటీ రెవెన్యూ డివిజన్
- త్వరలోనే ప్రభుత్వం జీవోను విడుదల చేయనుందని తెలిపిన ఎమ్మెల్యే
- పెబ్బేరు శ్రీరంగాపూర్ మండలాల్లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు



నవతెలంగాణ పెబ్బేరు

అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శనివారం శ్రీరంగాపూర్, పెబ్బేరు మండలాల్లో పర్యటించి వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ముందుగా శ్రీరంగాపూర్ మండలం తాటిపాముల గ్రామంలో రూ.70 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. రూ.18 లక్షల వ్యయంతో పాఠశాలలో అదనపు గదుల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. కంబాళాపూర్, షేరుపల్లి, వెంకటాపూర్ గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. శ్రీరంగాపూర్ మండలకేంద్రం నుంచి రంగవరం నుంచి ఫార్మేషన్ రోడ్డు నిర్మాణ పనులు, కేజీబీవీ స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం పెబ్బేరు మున్సిపాలిటీలో ఇటీవల ప్రారంభమైన రోడ్డు విస్తరణలో భాగంగా డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించారు.పట్టణంలోని 1వ వార్డులో ఆర్వో



ప్లాంటును ప్రారంభించారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని పీహెచ్సీ ముందు కొత్తగా నిర్మించిన షాపింగు కాంప్లెక్స్ ను, సెంట్రల్ లైటింగ్ సిస్టం, స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్లను, సుభాష్ చౌక్ నుండి పీజేపీ కెనాల్ వరకు రోడ్డు, డివైడర్ల నిర్మాణ పనులను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ కొద్ది రోజుల్లోనే పెబ్బేరు రెవెన్యూ డివిజన్ గా మారనుందని అందుకు సంబంధించిన జీవోను తొందరలోనే తీసుకువస్తానని ఎమ్మెల్యే అన్నారు. జనవరి 26 గణతంత్ర దినోత్సవ నాటి నుంచి మరో నాలుగు పథకాలను అమలు చేస్తున్నామని రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇల్లు లేని నిరుపేదలకు అందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వబోతున్నామని చెప్పారు. త్వరలోనే కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకంలో భాగంగా తులం బంగారం, మహిళలకు రూ.2500 భృతి , రూ. 4000 పెన్షన్ అమలు చేస్తామని చెప్పారు. అదేవిధంగా త్వరలో తాటిపాముల గ్రామ శివారులోనే ఒక పెద్ద ఇండస్ట్రియల్ రాబోతుందని, వనపర్తి నియోజకవర్గానికి స్పోర్ట్స్ స్కూల్, పెబ్బేరు పట్టణంలోని పీహెచ్సీ స్థానంలో 30 బెడ్ హాస్పిటల్ నిర్మాణానికి ఈ నెల 23న హెల్త్ మినిస్టర్ దామోదర రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేయనున్నారని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయి, వైస్ చైర్మన్ కర్రెస్వామి, కౌన్సిలర్లు అక్కమ్మ, పార్వతి, సుమతి, పద్మ, ఎల్లస్వామి, చిన్నఎల్లా రెడ్డి, పెబ్బేరు ఏఎంసీ చైర్పర్సన్, వైస్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, విజయవర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నేతలు వెంకటేష్ సాగర్, రాములు యాదవ్, శ్రీహరి రాజు, నరేందర్ రెడ్డి, పార్వతమ్మ, వెంకటయ్య, బీరం రాజశేఖర్ రెడ్డి, సురేందర్ గౌడ్, వాసుదేవారెడ్డి, దయాకర్ రెడ్డి, రంజిత్ కుమార్, దిలిప్ కుమార్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

"అభివృద్ధి లక్ష్యంగా ముందుకెళ్తున్నాం :ఎమ్మెల్యే

నవతెలంగాణ -ఆత్మకూరు



ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళు తున్నామని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం సాయంత్రం జిల్లా వైద్యాధి కారి డాక్టర్ శ్రీనివాస్, టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి కేశం నాగరాజు గౌడ్ గారులతో కలిసి ఎమ్మెల్యే ఆత్మకూరులోని స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించారు. ఆసుపత్రిలో రికార్డులను పరిశీలించి వైద్యులు మరియు సిబ్బంది లేకపోవడాన్ని అసహనం వ్యక్తం చేశారు.

పక్షం రోజుల్లో డయాలసిస్ కేంద్రం ప్రారంభం.

ఆత్మకూరుప్రభుత్వాసుపత్రిలో పక్షం రోజుల్లోగా రూపాయలు మూడున్నర కోట్ల నిధులతో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ప్రకటించారు. ఈ విషయమై వైద్య ఆరోగ్య శాఖ నుంచి అనుమతులు వచ్చాయన్నారు. ఈనెల 21వ తేదీన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఆత్మకూరు పట్టణానికి విచ్చేస్తున్నారని వెల్లడించారు. పట్టణ శివారులోని కొత్త ఆసుపత్రి భవనం నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు.రూపాయలు 18 కోట్లతో 50 పడకల ఆసుపత్రికి ప్రతిపాదనలు చేపడుతున్నామని తెలిపారు. రూపాయలు 35 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు చేపడుతున్నట్లు వెల్లడించారు.కార్యక్రమంలో ఎండి రహమతుల్లా, తులసిరాజ్ యాదవ్, అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ క్యాలెండర్ ను ఆవిష్కరణ



నవతెలంగాణ - మదనాపురం

సమస్యలపై ప్రజల గొంతుకను వినిపిస్తూ పరిష్కార మార్గంలో నవ తెలంగాణ ముందుకు కొనసాగుతుందని తహసీల్దార్ అబ్రహం లింకన్,మండల నాయకులు అన్నారు. మదనాపురం మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణలో శనివారం నవ తెలంగాణ 2025 నూతన క్యాలెండర్ను రిపోర్టర్ పల్లెపాగ విజయ్ తో కలిసి వారు ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత నవతెలంగాణ గా ఏర్పడినటువంటి దినపత్రిక నిత్యం ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా ఉంటూ వార్తలు రాయడం అభినందనీయమని కొనియాడారు.కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్,సాయి రెడ్డి,ఎంపీఓ హుస్సేనప్ప,లైబ్రరియన్ లక్ష్మయ్య, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వెంకటరాములు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గజ్జల నాగన్న,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డె కృష్ణ,ప్రధాన కార్యదర్శి జగదీష్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, టిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు రాజ్ కుమార్, సర్పంచుల సంఘం మండల మాజీ అధ్యక్షులు కురుమూర్తి, మాజీ మార్కెట్ చైర్మన్ వెంకట్ నారాయణ,నాయకులు ఖాజామైనద్దీన్, అక్కల మహదేవన్ గౌడ్,నాగన్న యాదవ్, కా రెడ్డి రవీందర్ రెడ్డి, తోకల రవి, సింగోటం,కోటకొండ చెన్నయ్య, మణి వర్ధన్, మహేందర్ నాయుడు, సాయిలు యాదవ్,కృష్ణఆయా శాఖల అధికారులు రమేష్ రెడ్డి,ఖాజా,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి





నవతెలంగాణ వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని హనుమాన్ టెకిడి, తెలుగుదేశం కార్యాలయంలో శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి నాగర్ కర్నూల్ పార్లమెంట్ కన్వీనర్ బి రాములు, మాజీ జెడ్పిటిసి గొల్ల వెంకటయ్య టీడీపీ నాయకులు ఆయన వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ చిత్ర రంగంలో ఆయన ఎనలేని సేవ చేశారని అన్ని పాత్రలు పోషించి ప్రజల హృదయాలలో నిలిచిపోయారని, రాజకీయాలలో ప్రవేశించి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని రాజకీయాలలో ఆయన చేసిన మార్పుల వల్ల ఈనాడు బడుగు బలహీన వర్గాలు నాయకత్వ పటిమను ప్రదర్శిస్తున్నారని, ఆయన వేసిన బాటలోనే ఇప్పటి ప్రభుత్వాలు ఆయన పథకాలను కొనసాగిస్తున్నారని ఆయన ప్రజలలో ప్రేమను సంపాదించుకొని వారి హృదయాలలో నిలిచిపోయారని వారు అన్నారు. ఈ కార్యక్ర మంలో సీనియర్ నాయకులు కొత్త గొల్ల శంకర్,కుమార్, గిరి,డి బాలరాజు, దస్తగిరి, బాలయ్య, ఫారుక్, నందమూరి అభిమానులు

టీడీపీ నాయకులు తదితరులు ఉన్నారు

పెబ్బేరు : పేద ప్రజల ఆశాజ్యోతి స్వర్గీయ ఎన్టీ రామారావు అని టీ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రామన్ గౌడ్ అన్నారు. శనివారం తెలుగుదేశంపార్టీ వ్యవ స్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి పద్మశ్రీ నంద మూరి తారకరామారావు 29వ వర్ధంతిని పురస్కరి ంచుకొని. పెబ్బేరు పట్టణం లోనీ ప్రభుత్వ హాస్పిటల్ లో తెలుగుదేశం పార్టీ నాయకులు రోగులకు పండ్లు బెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి రామన్ గౌడ్ మాట్లాడుతు సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అని భావించి తెలుగుదేశంపార్టీని స్థాపించి బడుగు, బలహీన వర్గాల వారికి అండగా నిలబడిన ఎన్టీఆర్ అన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ డాక్టర్ హరినాథ్ రెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు వాకిటి బాలరాజ్ రాఘవందర్ గౌడ్, తిరుమలేష్, మురళీగౌడ్, రాజు శెట్టి, పరమేష్, రాముడు, చంద్రశేఖర్, ఎల్లారెడ్డి ఎల్లాస్వామి, నీశేబాలరాజ్ అరవిందు పాల్గొన్నారు.

ఆత్మకూరు : పట్టణంలో శనివారం ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ అమారహై ఆయన ఆశయాలను కొనసాగిస్తాం అని నినాదాలు చేశారు.కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి డి అశోక్ కుమార్,ఎన్టీఆర్ అభిమానులు,కట్టెల మండి రాములు,తిరుపతయ్య గౌడ్,(జూరాల) లచ్చన్న గౌడ్, (ఖానాపురం) డి శ్రీనివాసరావు, రవి కుమార్,(జూరాల) రాములు, (తూంపల్లి) రవీందర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, మేస్త్రి వెంకటన్న, నరసింహులు గౌడ్, వడ్డే మన్యం, కురుమూర్తి, కొండన్న, తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల : మండల కల్వరాళ్ల గ్రామంలో శనివారం రోజు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు వర్ధంతి వేడుకలను టిడిపి నాయకులు కార్యకర్తలు ఆయన చిత్రమకానికి పూలమాలవేసి నివాళులర్పించి ఘనంగా వర్ధంతి వేడుకలను నిర్వహించుకున్నారు.

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో శనివారం ఉమ్మడి మాది ముఖ్యమంత్రి కీర్తిశేషులు నంద మూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడు కలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు ఎన్టీఆర్ విగ్ర హానికి పూలమాల వేసి నివాళులర్పించారు కార్యక్ర మంలో రాష్ట్ర తెలుగు దేశం పార్టీ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి డి అశోక్ కుమార్, ఎన్టీఆర్ అభిమానులు, కట్టెల మండి రాములు, తిరుపతయ్య గౌడ్, (జూరాల) లచ్చన్న గౌడ్, (ఖానాపురం) డి శ్రీనివాస రావు, రవికుమార్, (జూరాల) రాములు, (తూం పల్లి) రవీందర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, మేస్త్రి వెంకటన్న, నరసింహులు గౌడ్, వడ్డే మన్యం, కురుమూర్తి, కొండన్న, పాల్గొన్నారు.



బీసీ స్టడీ సర్కిల్ లో నిరుద్యోగులకు ఉచిత కోచింగ్


నవతెలంగాణ- వనపర్తి రూరల్

నిరుద్యోగ యువతీ యువకుల కొరకు తెలంగాణ ప్రభుత్వం బిసి నిరుద్యోగ యువతకు ఎస్ఎస్సి, మరియు ఆర్ఆర్ బి ,బ్యాంకింగ్ సర్వీస్ పరీక్షల కొరకు 100 రోజుల ఉచిత కోచింగ్ ఇవ్వబడుతుందని బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ కె రాములు ప్రకటనలో తెలిపారు. అర్హులైన, డిగ్రీ ఉత్తీర్ణులైన జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లాల నిరుద్యోగులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. తల్లిదండ్రుల ఆదాయం గ్రామీణ ప్రాంతాలవాసులకు 1.50 లక్షల లోపు, పట్టణ ప్రాంత వాసులకు రెండు లక్షల లోపు కలిగి ఉండాలని, రిజర్వేషన్ ప్రకారం బీసీ విద్యార్థులకు 75శాతం ఇతర విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయింపబడునని ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ఈనెల 20 నుండి ఫిబ్రవరి 9 వరకు దరఖాస్తు చేసుకోవాలని ఫిబ్రవరి 15 నుంచి కోచింగ్ ప్రారంభం అవుతుందని ఈ కోచింగ్ నందు అనుభవజ్ఞులైన అధ్యాపకులచే కోచింగ్ ఇవ్వబడునని కోచింగ్ అనంతరం స్టడీ మెటీరియల్స్ ఇవ్వబడునని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు మా ఫోన్ నెంబర్ 08546-293 022 సెల్ నెంబర్ 9985 434941 అడ్రస్ మొదటి రైల్వే గేట్ దగ్గర టి టి ఎన్ బిల్డింగ్ బీసీ స్టడీ సర్కిల్ గద్వాల నందు సంప్రదించాలని తెలిపారు

రంగాపూర్ శివాలయాన్ని పదిలపరచాలి...

- పురావస్తు పరిశోధకులు డా.ఈమని శివ నాగిరెడ్డి

నవతెలంగాణ- పెబ్బేరు



పెబ్బేరు మండలానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న బ్రిడ్జి రంగాపూర్ లోని ఓటి గుడిని పరిరక్షిం చాలని పురావస్తు పరిశో ధకుడు ,ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి అన్నారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బి.రామ చంద్రారెడ్డి ఇచ్చిన సమా చారం మేరకు శనివారం ఆలయాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... వనపర్తి సంస్థానానికి చెందిన జనంపల్లి రంగారెడ్డి 400 సంవత్సరాల క్రితం విజయనగర వాస్తు శిల్ప శైలిలో శివాల యాన్ని నిర్మించాడని,ఆలయ గోడలు ద్వారా శిల్పాల పై అనేక పౌరాణిక శిల్పాలు ఆకర్షణియంగా తీర్చిదిద్దబడి నాయని,ఆలయ శిఖరం పై కప్పల భాగం వరకు కూలిపోయిందని,చారిత్రక ప్రాధాన్యత గల ఈ ఆలయాన్ని పునరుద్ధరించాలనీ గ్రామస్తులకు శివ నాగిరెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వెన్నెల సాహిత్య అకాడమీఅధ్యక్షులు ముచ్చర్ల దినకర్, కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యులు డాక్టర్ బై రోజు శ్యాంసుందర్ పడే సాయి, కరుణాకర్ రెడ్డి,అద్దంకి రవీంద్ర, గ్రామస్తులు మందడి చిరంజీవి,బాపనపల్లి రమేష్,ఆలేటి జానీ,జల్ల విష్ణు,బాలకృష్ణ,శాంతమ్మ, సాయన్న పాల్గొన్నారు

ఆత్మకూరులో గుర్తు తెలియని వ్యక్తి మృతి

మదనాపురం : ఆత్మకూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ముందు గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు తెలిపారు.శనివారం సీఐ శివ కుమార్, ఆత్మకూర్ ఎస్ఐ నరేందర్ మదనాపురం పోలీసుల ద్వారా ప్రకటన చేశారు. ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రి ముందు మృతిచెందిన మగ మనిషి వయస్సు దాదాపు 40 నుండి 45 సంవత్సరాల మధ్యలో ఉండవచ్చన్నారు. చనిపోయిన వ్యక్తి శవాన్ని మార్చురీ గదికి తరలించినట్లు వివరించారు.ఎవరైనా గుర్తుపట్టిన వారు ఉంటే ఆత్మకూరు సీఐ నెంబర్ 8712670630,ఎస్సై నెంబర్ 8712670631 లకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
ఆదివారం | జనవరి 19, 2025 | www.navatelangana.com

'పేదలందరికి ఇండ్ల స్థలాలిచ్చి, ఇళ్లు నిర్మించివ్వాలి'



నవతెలంగాణ-పెంట్లవెల్లి

పేదలందరికి ఇండ్ల స్థలాలు ఇచ్చి, ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు డి.ఈశ్వర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ముఖ్య కార్యకర్తల సమావేశం తిమ్మస్వామి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్న సర్వే నెంబర్ 22, 27లో ఉన్న ఇళ్ల స్థలాల భూమిని పంపిణీ చేసి, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి గ్రామంలో గ్రామసభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరిగేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. 78ఏళ్ల స్వాతంత్ర కాలంలో పేదలు ఇళ్ల స్థలం కావాలి సాగుభూమి కావాలని అడుగుతుంటే కేంద్రంలో ఉండే బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్లకు సంప న్నవర్గాలకు ఊడిగం చేస్తుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై మండిపడ్డారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకుల లక్ష్మయ్య గోవిందమ్మ, గుండమ్మ, వెంకట స్వామి, పెంటయ్య, లక్ష్మీ దేవమ్మ, చిట్టెమ్మ, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

100 పడకల ఆస్పత్రి స్థలం పరిశీలన



నవతెలంగాణ-కల్వకుర్తి

కల్వకుర్తి పట్టణంలో చేపట్టబోయే 100 పడకల ప్రభుత్వ ఆస్పత్రి భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కలెక్టర్ బాదావత్ సంతోష్ శనివారం పరిశీలించారు. పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు నూతన ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణం కొరకు అనువైన ప్రభుత్వ స్థలాన్ని గుర్తించేందుకు కలెక్టర్ కల్వకుర్తి ఆర్డీవో శ్రీను, రెవెన్యూ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కల్వకుర్తి పట్టణంలోని డబుల్ బెడ్‌రూమ్ సమీపంలో ఉన్న 99వ సర్వే నెంబర్లో గల 5 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. ఆస్పత్రి నిర్మాణానికి అవసరమైన స్థలానికి సంబంధించి విస్తీర్ణం, రోడ్డు అనుసంధానం, భౌగోళిక పరిస్థితులు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. స్థలాన్ని పునః పరిశీలించి, ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణానికి అనువైనదిగా ఉంటే ప్రతిపాదనలను సిద్ధం చేయాలని ఆర్డీవోకు ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న 100 పడకల ఆస్పత్రిని అత్యాధునిక సదుపాయాలతో నిర్మించనున్నట్లు, ఇది స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడానికి దోహదపడుతుందని తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఆస్పత్రికి కావలసిన స్థలాన్ని సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట కల్వకుర్తి ఆర్డీవో శ్రీను, రెవెన్యూ అధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వీధి కుక్కల దాడిలో ఎనిమిది గొర్రెల మృతి



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మున్సిపాలిటీ చుక్కాయిపల్లి గ్రామంలో వీధి కుక్కల దాడిలో చిన్నమోని వెంకటస్వామికి చెందిన 8 గొర్రెలు మృతి చెందాయి. విషయం తెలుసుకున్న 3వ వార్డ్ కౌన్సిలర్ మాచుపల్లి బాలస్వామి, సింగిల్ విండో డైరెక్టర్ పసుపుల నరసింహ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. చిన్నమోని వెంకటస్వామి కుటుంబానికి ప్రభుత్వం తరపున అన్ని విధాల ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మదుగం లక్ష్మయ్య వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం-హైదరాబాద్ ప్రధాన రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

- మూడు కార్లు ఢీ • వ్యక్తి దుర్మరణం • ఐదు మందికి గాయాలు



నవతెలంగాణ-అచ్చంపేట

శ్రీశైలం-హైదరాబాద్ ప్రధాన రహదారి అచ్చంపేట మండలం హాజీపూర్ సమీపంలోని సాయి బాబా వద్ద శనివారం మధ్యాహ్నం మూడు కార్లు బలంగా ఢీకొన్న ఘటనలో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. అచ్చంపేట ఎస్సై రమేష్ కథనం మేరకు హైదరాబాదు నుండి ఇన్నోవా కారులో అచ్చంపేట మండలం రంగాపూర్ గ్రామంలో జరుగుతున్న ఉర్సు జాతరకు వస్తున్న ఇన్నోవా కారు- శ్రీశైలం నుండి కర్ణాటక రాష్ట్రం గుల్బర్గాకు వెళుతున్న రెండు రెండు కార్లను బలంగా ఢీకొనడంతో ఇన్నోవాలో ఉన్న జిలాని(21) మృతి చెందాడు. కారులో ఉన్న మరో ఐదు మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. గాయాల పాలైన వారిని అచ్చంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఇన్నోవా డ్రైవర్ అమర్ కు తీవ్ర గాయాలయ్యాయని ఆయన తెలిపారు. మృతి చెందిన జిలాని శవాన్ని అచ్చంపేట ఏరియా ప్రభుత్వ ఆస్పత్రి మార్చురికి తరలించినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

దేవుని తిరుమలాపూర్ గ్రామ సెక్రెటరీగా నవీన్



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని దేవుని తిరుమలాపూర్ గ్రామానికి నూతన గ్రామపంచాయతీ సెక్రటరీగా నవీన్ శనివారం పదవి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామ బీజేపీ నాయకులు, యువకులు సెక్రెటరీ మర్యాదపూర్వకంగా కలిసి శాలవాతో సన్మానించారు.

ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండా కాపాడాలి



నవతెలంగాణ-కోడేరు

మండల పరిధిలోని జనంపల్లి గ్రామంలో మండల అధికారులు రైతు భరోసా సర్వేకు రావడంతో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శివశంకర్ డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అధికారులు గ్రామంలోని ప్రభుత్వ భూములను దేవాలయ భూములను కబ్జాకు గురికాకుండా కాపాడాలన్నారు. అలాగే యువకులకు సరైన క్రీడామైదానం లేకపోవడంతో క్రీడ నైపుణ్యాలను నేర్చుకోవడానికి ఇబ్బంది పడుతున్నారన్నారు. కాబట్టి అధికారులు ఇట్టి విషయంపై స్పందించాలన్నారు.

పథకాల సర్వేను సమగ్రంగా నిర్వహించాలి : జిల్లా అదనపు కలెక్టర్



నవతెలంగాణ- తెలకపల్లి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సంక్షేమ పథకాల అర్హుల ఎంపిక ప్రక్రియ సమగ్ర సర్వేను సర్వే అధికారులు సిబ్బంది సమగ్రంగా నిర్వహించాలని నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్ అన్నారు. శనివారం మండల కేంద్రానికి చేరుకున్న వారు తహసీల్దార్ కార్యాలయంలో ఉన్నతాధికారులతో టెలి కాన్ఫరెన్స్‌లో పాల్గొని అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందించాలనే లక్ష్యంతో ప్రారంభమైన రేషన్ కార్డుల ఎంపిక పరిశీలన, రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు మొదలగు నాలుగు పథకాలకు సంబంధించిన సమగ్ర సర్వేను పగడబందిగా నిర్వహించి అర్హులైన వారిని ఎంపిక చేయాలని సూచించారు. ఈనెల 20 వరకు లబ్ధిదారులను ఎంపిక చేసి ఈ నెల 21 నుంచి గ్రామసభలలో ఆమోదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్‌తో పాటు డీఎస్ఓ శ్రీనివాస్, తహసీల్దార్ జాకిర్ అలీ, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల అమలుకై క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలి

- కలెక్టర్ బాదావత్ సంతోష్
- సమగ్ర వివరాలను సేకరించాలి
- 20వ తేదీ నాటికి అన్ని గ్రామాలలో వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలి



నవతెలంగాణ-ఊరుకొండ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలన సందర్భంగా అర్హులైన వారి వివరాలను సేకరించాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సంబంధిత అధికారులకు, సర్వే బృందాలకు సూచించారు. శనివారం మండల కేంద్రంలో పాటు మండలంలోని ఊరుకొండ పేట గ్రామాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కల్వకుర్తి రెవిన్యూ పరిధిలోని ఊరుకొండ మండల కేంద్రంతో పాటు ఉరుకొండ పేట గ్రామాల్లో ప్రభుత్వ పథకాల అమలుకు క్షేత్రస్థాయి పరిశీలనలో సేకరించిన వివరాలను తప్పులు లేకుండా క్రమపద్ధతిలో రిజిస్టర్లలో నమోదు చేయాలని, తద్వారా డేటా ఎంట్రీ సమయంలో పొరపాట్లకు అవకాశం ఉండదని సూచించారు. గ్రామాలలో రైతు భరోసా, రేషన్ కార్డుల జారీ తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను నిశితంగా పరిశీలన జరిపారు. అర్హులైన లబ్ధిదారులను ఏ ప్రాతిపదికన గుర్తిస్తున్నారు. ఏయే అంశాలను పరిగణలోకి తీసుకుంటున్నారు. సేకరించిన అంశాలను రిజిస్టర్లలో క్రమపద్ధతిలో నమోదు చేస్తున్నారా? లేదా అని తనిఖీ చేసిన కలెక్టర్, అధికారులకు కీలక సూచనలు చేశారు. జిల్లా వ్యాప్తంగా ప్రతీ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ఫీల్డ్ వెరిఫికేషన్ వేగంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరిస్తూ సమగ్ర వివరాలను సేకరించాలని, ఆధార్ కార్డు, ప్రజాపాలన దరఖాస్తులు, సామాజిక ఆర్థిక సర్వే వివరాలతో క్షేత్రస్థాయి పరిశీలన వివరాలను సరిచూసుకోవాలన్నారు. రైతు భరోసా పథకానికి సంబంధించి నాలా కన్వర్షన్, గోదాములు, రైస్ మిల్లులు, డీటీసీపీ లేఅవుట్, భూసేకరణ, వ్యవసాయానికి యోగ్యంగా లేని భూములను సర్వే నెంబర్ల వారీగా పరిశీలించాలని, భూభారతి(ధరణి) పోర్టల్, గూగుల్ మ్యాప్‌ల ఆధారంగా వాస్తవ వివరాలను నిర్ధారణ చేసుకోవాలని సూచించారు. డిజిటల్ సంతకం ఉన్న పట్టా పాస్ బుక్కులకు సంబంధించి కూడా సదరు భూములలో పంటలు సాగు చేస్తున్నారా లేదా అన్నది క్రాప్ బుకింగ్ వివరాల ఆధారంగా పరిశీలన చేయాలన్నారు. వ్యాపార, వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న భూములను క్షేత్రస్థాయిలో గుర్తించి పూర్తి వివరాలను నమోదు చేసుకోవాలని, వాటిని సంబంధిత పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని సూచించారు. కొత్త రేషన్ కార్డుల కోసం అర్హులైన కుటుంబాలను గుర్తించాలని, రేషన్ కార్డులలో పేర్ల తొలగింపుతో పాటు కొత్త పేర్లను చేర్చడం వంటివి కూడా చేయాల్సి ఉన్నందున దరఖాస్తుదారుని కుటుంబంలోని సభ్యులందరి వివరాలను సేకరించాలని తెలిపారు. ఎలాంటి గందరగోళం, తప్పిదాలకు ఆస్కారం లేకుండా క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా చేపడుతూ, ఈ నెల 20వ తేదీ నాటికి అన్ని గ్రామాలలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఫీల్డ్ వెరిఫికేషన్‌కు వెళ్లడానికి ముందే ఆయా గ్రామాలలో చాటింపు ద్వారా ప్రజలకు ముందస్తు సమాచారం తెలియజేయాలని సూచించారు. అర్హుల జాబితాల రూపకల్పనలో ఏవైనా సందేహాలు ఉంటే అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని ఫీల్డ్ వెరిఫికేషన్ నిర్వహిస్తున్న బృందాలకు సూచించారు. క్షేత్రస్థాయి పరిశీలన బృందాల పనితీరును మండల స్థాయిలో తహసీల్దార్లు, డివిజన్ స్థాయిలో ఆర్డీఓలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. ఊరుకొండ నర్సరీలను పరిశీలించి మొక్కలు నాటాలని సూచించారు. అంతకుముందు ఊరుకొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సిబ్బంది అర్చకులు కలెక్టర్‌కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈనెల 25 నుంచి ప్రారంభం కానున్న బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను కలెక్టర్‌కు అందజేసి తప్పకుండా రావాలని కోరారు. కలెక్టర్ వెంట మండల తహసీల్దార్ రామకోటి, ఎంపీడీవో కృష్ణయ్య, మండల వ్యవసాయ అధికారులు, తదితరులు ఉన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే కసిరెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్/ మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి





ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదిన వేడుకలు నియోజకవర్గంలోని అన్ని మండలాలలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. కల్వకుర్తి పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి, కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన, మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు. అంతకుముందు మహబూబ్‌నగర్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం కేక్ కట్ చేశారు. పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుక్రవారం అర్ధరాత్రి నుంచే ఆయన జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. పట్టణంలో ఎక్కడ చూసినా ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపే హోర్డింగ్‌లు దర్శనమిచ్చాయి. కడ్తాల్, ఆమనగల్లు, తలకొండపల్లి, వెల్దండ మాడ్గుల మండల కేంద్రాలలో సైతం ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు స్థానిక నాయకులు ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాగూర్, బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు జూలూరి రమేష్ బాబు, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్, డాక్టర్ శివరాం, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర నాయకులు చంద్రకాంత్ రెడ్డి, మిరియాల శ్రీనివాసరెడ్డి, పడకంటి వెంకటేష్, బృంగి ఆనంద్‌కుమార్ ముఖ్య నాయకులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

వామపక్ష పార్టీల మద్ధతుతో గెలిచాను..

జన్మదిన వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే మాటాడుతూ సీపీఐ(ఎం) మద్దతుతో తాను విజయం సాధించానని, ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించి ప్రతి ఒక్కరికి సామాజిక న్యాయం చేస్తానని హామి ఇచ్చారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు ఆంజనేయులు, పరుషరాములు, బాల్‌రెడ్డి ఉన్నారు.

ఆరోగ్య కేంద్రాల్లో ఆకస్మిక తనఖీలు



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలం కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను శనివారం నాడు జిల్లా టీకాల అధికారి డాక్టర్ కే రవికుమార్ నాయక్ ఆకస్మిక తనఖీ చేశారు. బిజినపల్లి మండల వైద్యాధికారి డాక్టర్ శివకుమార్ రోగులకు అందిస్తున్న సేవలు గురించి వివరించారు. మెరుగైన చికిత్సల కోసం నిర్వహిస్తున్న రక్త పరీక్షలకు తెలంగాణ డయాగ్నస్టిక్స్ సెంటర్‌కు పంపాలని ఆయన సూచించారు. మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పాలన ఆకస్మికతనిఖీ చేశారు. 12రకాల వ్యాక్సిన్ యొక్క నిల్వలను పరిశీలించారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా అందిస్తున్న అన్ని రకాల వ్యాధి నిరోధక టీకాలను సూచించిన శీతోష్ణస్థితిలోనే భద్రపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ శివకుమార్, డాక్టర్ కిరణ్ కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ ఆంజనేయులు, ఆరోగ్య పర్యవేక్షకులు కే.గంగ, ఆరోగ్య సిబ్బంది కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సమస్యలు పరిష్కరించాలని నిరసన



నవతెలంగాణ-కల్వకుర్తి

కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరుతూ రుణమాఫీ సాధన రైతు జేఏసీ ఆధ్వర్యంలో శనివారం కల్వకుర్తిలో నిరసన చేపట్టారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నుంచి ఆర్డిఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం రైతు జేఏసీ అధ్యక్షులు బండెల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ముందు ఇచ్చిన హామీని విస్మరించారని ఆయన మండిపడ్డారు. రెండు లక్షల లోపు రుణమాఫీ కానీ రైతులు ఎంతోమంది బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని మండిపడ్డారు. మంత్రులు పూటకో మాట మాట్లాడుతూ రైతులలో గందరగోళం సృష్టిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డిఓ కార్యాలయ అధికారికి అందజేశారు.కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులున్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



నవతెలంగాణ-తాడూర్

సంగారెడ్డి పట్టణంలో జరిగే సీపీఐ(ఎం) నాల్గవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అంతటి కాశన్న పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలిలో సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభల పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సీపీఐ(ఎం)) నాలుగవ మహాసభలు సంగారెడ్డి పట్టణంలో జనవరి 25 నుంచి 28 వరకు 4 రోజుల పాటు జరుగుతాయని తెలిపారు. ఈ మహాసభలలో గత మూడేళ్లలో ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) చేసిన పోరాటాలను సాధించిన విజయాలను చర్చించి రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం చేయవలసిన పోరాటాలకు రూపకల్పన చేస్తామన్నారు. అదే సందర్భంలో ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించే మతోన్మాద భావజాలానికి వ్యతిరేకంగా ప్రజలను ఐక్యంగా ఉంచి సంఘటితం చేసేందుకు భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకొనే ఈ మహాసభలకు రాష్ట్ర నలుమూలల నుంచి ప్రజల అధిక సంఖ్యలో హాజరు అవుతారని తెలిపారు. ఈ మహాసభలలో రైతులు, మహిళలు, కార్మికులు, విద్యార్థులు తదితర వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను, చర్చించి వాటి పరిష్కార మార్గాలను, ప్రత్యామ్నాయాలను ప్రజల ముందు ఉంచుతామని రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం జరిగే ఈ మహాసభలకు సీపీఐ(ఎం) పోలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్ బీవీ రాఘవులు రాష్ట్ర నాయకత్వం హాజరవుతున్నారన్నారు.25న జరిగే బహిరంగ సభకు జిల్లా నుంచి పెద్ద ఎత్తున కార్మికులు ప్రజలు హాజరుకావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు ఎనిపోతుల కాశన్న, అంతటి మహేష్, ఎని పోతుల వెంకటస్వామి, సీనియర్ నాయకులు దాసరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వంగూరు : సంగారెడ్డి పట్టణంలో ఈనెల 25, 26, 27, 28 తేదీలలో జరిగే సీపీఐ(ఎం) నాల్గవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని మండల కేంద్రంలో గోడపత్రికలను విడుదల చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు ఎం.కేశవులు, రైతులు గోపాల్ నోకియా, శ్రీశైలం, సత్తయ్య, అంజయ్య, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



పంటల సాగుకు అనుకూలం లేని భూముల వివరాలను సేకరించాలి : ఆర్డీఓ కె.సురేష్



నవతెలంగాణ-తెలకపల్లి

వ్యవసాయ పంటల సాగుకు అనుకూలంగా లేని భూములను సేకరించి నమోదు చేయాలని నాగర్‌కర్నూల్ ఆర్డీఓ కె.సురేష్ వ్యవసాయ అధికారులు, సిబ్బందికి సూచించారు. శనివారం మండల పరిధిలోని అనంతసాగర్, ఆలేరు, గట్టునెల్లికుదురు, జన్మిస్తాపూర్ గ్రామాలలో వ్యవసాయ అధికారులు సిబ్బంది ఫీల్డ్ పరిశీలన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. మాట్లాడుతూ సాగుకు యోగ్యం కానటువంటి భూముల వివరాలు సేకరించడం ముఖ్యంగా పంట పొలాల్లో ఇళ్ల నిర్మాణం, గోదాముల నిర్మాణం, కోళ్ల ఫారాలు, చేపల చెరువులు, అదేవిధంగా కాలువలకు రోడ్లకు పోయినటువంటి భూముల వివరాలు సేకరించి నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నర్మద, ఏఈఓలు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మానిఫెస్టో అమలు చేయాలి : నాగం శశిధర్ రెడ్డి



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

2023లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలలో భాగమై మేనిఫెస్టోలో ఇచ్చిన 66 హామీలు అమలు చేయాలని నాగం శశిధర్‌రెడ్డి అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అందులో భాగమై నిరుపేద హిందూ, ముస్లిం ఆడపడుచులకు వివాహ కానుకగా కేసీఆర్ ఇచ్చే ఒక లక్ష కాకుండా అయిన తులం బంగారం ఇస్తానని చెప్పింది. దివ్యాంగుల నెలసరి పెన్షన్ 3000 నుండి 6000కు పెంచారన్నారు. ప్రతి ఆటో డ్రైవర్‌కు సంవత్సరానికి 12, వేలు ఆర్థిక సాయం చేస్తానని చెప్పింది 18 సంవత్సరాలు నిండిన తెలంగాణలో చదువుకునే ప్రతి ఆడబిడ్డకు ఎలక్ట్రిక్ స్కూటర్లు ఫ్రీగా ఇస్తానని హామి ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఇట్లాంటి అనేక రకాల 420 హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజల్ని నిలువునా మోసం చేయుటకు అభయాసం పేరుపైన మళ్లీ కొన్ని కొత్త స్కీమ్స్ తీసుకొచ్చింది. అందులో భాగంగానే ఆరు గ్యారెంటీలు అనే ఒక కొత్త మోసపూరిత హామీలు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ఏటీఎం కార్డు రూపంలో గ్యారెంటీ కార్డులు పంచి అధికారంలోకి వచ్చింది ఇది మరచిన మన స్థానిక ఎమ్మెల్యే సోదరులు రాజేష్ రెడ్డికి కనీసం 6 గ్యారంటీలలో ఎన్ని పథకాలు పూర్తిగా అమలవుతున్నాయో తెలుసా? తెలిస్తే అమలవుతున్న పథకాలపైన బహిరంగ చర్చకు సిద్ధమా రాజేష్ రెడ్డికి నిజంగా కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలపై అవగాహన ఉంటే గత కొన్ని రోజుల క్రిందగా ఆర్టీసీ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షిక సంబరాలలో 90శాతం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలు అమలవుతున్నా మన స్థానిక ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి బహిర్గతంగా మళ్లీ అబద్ధపు ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజులలో ఈ యొక్క ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్నారు కదా కానీ, ఇప్పటివరకు 14 నెలలు గడుస్తున్న ఇంతవరకు అమలు కాలేదు మహాలక్ష్మ పథకం కింద ప్రతి మహిళకు ఇచ్చే ప్రతి నెల రూ.2500 ఇస్తామని హామీ ఇచ్చి మహిళలకు మోసం చేశారు. కాబట్టి 14 నెలలకి మొత్తం కలిపి ఇవ్వాలి 35000 మీ ప్రభుత్వం మహిళలకి బాకీ ఉంది రైతులకు మరియు కౌలు రైతులకు ఎకరానికి 15000 ఎప్పుడు ఇస్తారు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ఇప్పటికీ మూడు పంటలు పూర్తయినాయి? యువ వికాసం పేరుమీద పేరుమీద విద్యార్థులకు 5 లక్షల కార్డులు ఎప్పుడు ఇస్తారు? చేయూత పింఛన్ 4000 వికలాంగులకు 6000 ఎప్పుడు ఇస్తారు ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి? గృహ నిర్మాణం వినిపి స్థలం మీరు చెప్పిన గృహ నిర్మాణం ఇంటి స్థలం ఎప్పుడు ఇస్తారు? ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో సగం మందికి పైగా వన్ టైం ఎమ్మెల్యేలుగా మిగిలిపోతారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజులలో ఈ యొక్క ఆరు గ్యారెంటీలు అమలు చేస్తాం అన్నారు కదా కానీ ఇప్పటికీ 14 నెలలు 400 రోజులు గడిచిపోయిన ఈ పథకాలు అమలు చేయడం చేతగాని మీ ప్రభుత్వం ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అర్థం రవి, బాల గౌడ్, తిమాజిపేట్ పందు, లక్ష్మయ్య, కృష్ణారెడ్డి, బోనాసి లక్ష్మయ్య సంతోష్ రావు, కురుమయ్య, సుభాష్, శ్రీనివాస్ రెడ్డి, రాజవర్ధన్ రెడ్డి, భీమయ్య, ఎద్దుల దామోదర్ రెడ్డి వెంకటేష్, శంకర్, భీముడు, సత్యం, అహ్మద్, విష్ణు చారి, రాజు, ఖదీర్, చందు, పెంటయ్య గౌడ్ పాల్గొన్నారు.

ప్రజా పోరాటాలకు అండగా నిలవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటి సభ్యులు ఉప్పేర్ నరసింహ



నవతెలంగాణ-జోగులాంబ గద్వాల

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సీపీఐ(ఎం)) రాష్ట్ర నాల్గవ మహాసభలకు సహకరించి ప్రజా పోరాటాలకు అండగా నిలవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ ప్రజలను కోరారు. రాష్ట్ర మహాసభల సందర్భంగా జిల్లా కేంద్రంలో ప్రజల నుంచి స్వచ్ఛంద విరాళాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రమజీవుల గొంతుక పీడిత ప్రజలకు అండగా నిరంతర పోరాటాలు చేస్తున్న సీపీఐ(ఎం) పార్టీకి ఆర్థిక సహకారాలు అందించి ప్రజా ఉద్యమాలకు అండగా నిలవాలని ప్రజలను కోరారు. పేదలు వ్యవసాయ కూలీలు, వృత్తిదారులకు అండగా నిలిచి పోరాటాలు చేసిన చరిత్ర సీపీఐ(ఎం)కే దక్కుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతం చేసి సమాజ మార్పులో కీలక పాత్ర పోషిస్తున్న సీపీఐ(ఎం) మహాసభలకు విరివిగా విరాళాలు అందించి మహాసభల జయప్రదానికి కృషి చేయాలని కోరారు. విభజన విద్వేష రాజకీయాలకు వ్యతిరేకంగా సమాజంలో సామరస్య పూర్వక వాతావరణ కోసం నిరంతరం కృషి చేస్తున్న సీపీఐ(ఎం) పార్టీని ప్రజలు ఆదరించాలని కోరారు. సీపీఐ(ఎం) సమాజంలో జరుగుతున్న ఆర్థిక రాజకీయ సామాజిక దోపిడీలకు వ్యతిరేకంగా ప్రజలందరిని సంఘటితపరిచి దోపిడీ పీడనకు వ్యతిరేకంగా ఉధృతమైన ప్రజా పోరాటాలను నడిపిందని గుర్తు చేశారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడమే కాక కార్మిక హక్కులపై ప్రభుత్వాలు ఉక్కుపాదంతో అణచివేసిన ప్రతిసారి వారికి అండగా నిలబడిందన్నారు. అంతటి ఘన చరిత్ర కలిగిన సీపీఐ(ఎం)కు ఆశయ బలం తప్ప ఆర్థిక బలం లేదని సీపీఐ(ఎం) పార్టీ మహాసభలకు హర్థిక ఆర్థిక సహకారాలు అందించి మహాసభల విజయవంతానికి సహకరించి, భవిష్యత్తు ప్రజా పోరాటాలకు అండగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో నాయకులు బాలకృష్ణ, మజ్జిగ ఆంజనేయులు, రామకృష్ణ, వీరేష్, భాస్కర్, విష్ణు, చంద్రం, నరసింహ, రాము, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన నవోదయ ప్రవేశ పరీక్ష

నవతెలంగాణ-నారాయణపేట

జిల్లా కేంద్రంలో శనివారం నిర్వహించిన మూడు సెంటర్లలో నవోదయ పరీక్ష కేంద్రాలను డీఈఓ సందర్శించారు. ప్రశాంతంగా ముగిసిందని డీఈఓ గోవిందా రాజులు ఒక ప్రకటనలో తెలిపారు. జవహర్ నవోదయ విద్యాలయంలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఆరో తరగతి ప్రవేశ పరీక్షకు విద్యార్థులు 696 రావలసి ఉండగా పరీక్షకు హాజరైన విద్యార్థులు సంఖ్య 578 హాజరైనట్లు, 118 విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు.

ఎఫ్ఎల్ఎన్ మధ్యంతర పరీక్ష వివరాలను ఆన్‌లైన్ చేయాలి : ఎంఈఓ రామచంద్రాచారి



నవతెలంగాణ-ఊట్కూర్

ఎఫ్ఎల్ఎన్ మధ్యంతర పరీక్ష వివరాలను వెంటనే ఆన్‌లైన్ చేయాలని ఎంఈఓ రామచంద్రాచారి అన్నారు. శనివారం మండల పరిధిలో పెద్దపొర్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరగా విద్యార్థుల ఆటోమేటిక్ పర్మనెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ నంబర్‌ను జనరేట్ చేయాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. ఉపాధ్యాయులు బోధనలో టీచింగ్ హ్యాండ్ బుక్, టెక్స్ట్ బుక్, వర్క్ బుక్‌లను అనుసంధానం చేస్తూ బోధనోపకరణాలను ఉపయోగిస్తూ విద్యార్థులకు బోధన చేయాలన్నారు. అలాగే ఉపాధ్యాయుల కొరతను అధిగమించేందుకు గ్రామస్థుల సహకారంతో పాఠశాలలో ఇద్దరు వాలెంటీర్స్‌ను నియమించుకున్నందుకు అభినందించారు. దీనికి ముందు పాఠశాల తరగతి గదిలో విద్యార్థులకు విద్యార్థులు చెప్పిన జవాబులకు ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింగప్ప, సీఆర్‌పీ రాజశేఖర్ ఉపాధ్యాయుల బృందం కృష్ణ, షబానా, రాజశ్రీ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ విడుదల



నవతెలంగాణ-ఊట్కూర్

మండల కేంద్రమైన ఉట్కూర్ లో శనివారం కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ 2025 సంవత్సరం గాను వాల్ పోస్టర్ ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విగ్నేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో విడుదల చేశారు ఈ కార్యక్రమంలో పి ఎ సి ఎస్ చైర్మన్ బాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్ రెడ్డి కోరం మహేష్ రెడ్డి. ఎల్కోటీ జనార్దన్ రెడ్డి కోక్కు శంకర్ .దత్తు. జమీరెడ్డి మాజీ వార్డ్ మెంబర్ సమి నరసింహ గౌడ్ తో పాటు ముఖ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

'క్రైస్తవుల సమస్యల పరిష్కారానికి కృషి'

- భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-ధన్వాడ

క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటానని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. నూతన సంవత్సరం, సంక్రాంతి సందర్భంగా నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలోని ప్రార్థనా మందిరంలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు 50మంది క్రైస్తవ సోదర, సోదరీమణులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారని, వాటిని పరి ష్కరించేందుకు కృషి చేస్తానని హామీ నిచ్చారు. అంతకుముందు రాజ్ కుమార్ రెడ్డి దంపతులను నిర్వాహకులు శాలువ, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో చర్చి పాస్టర్లు, సేవకులు, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, హన్మంతు, సుదర్శన్ రెడ్డి, వెంకటేష్, శివ రాజ్, శ్రీనివాస్, వెంకటప్ప, నర్సిం హులు, సంతోష్, రుద్రారెడ్డి, వెంకట రావు, ఎం.సంతోష్, అశోక్, అధిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

గద్వాల-నారాయణపేట

ఆదివారం | జనవరి 19, 2025 | www.navatelangana.com

పిల్లలు చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి : ఎంఈఓ




నవతెలంగాణ-ఊట్కూర్

ప్రతి ఒక్కరూ తమ పిల్లలను మంచిగా చదివించి ఉన్నత స్థానాలకు ఎదిగే విధంగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంఈఓ రామచంద్ర చారి అన్నారు. శనివారం మండల పరిధిలోని చిన్న పొర్ల గ్రామంలో బడి బయటి పిల్లల సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రామచంద్ర చారి పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పిల్లలను చదివించాలని, వీటి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. పిల్లలు చదువుకుంటే కలిగే లాభాల గురించి పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు తమ తమ పిల్లలను చదివించాలని సూచించారు. బడి బయటి పిల్లల సర్వేలో భాగంగా 0 నుంచి 14 సంవత్సరాలు, అలాగే 14 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాల పిల్లలను గుర్తించడం జరిగిందన్నారు. మధ్యలో చదువును ఆపివేసిన పిల్లలకు చదివించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, సీఆర్‌పీ రాజశేఖర్ గౌడ్, అంగన్వాడీ టీచర్ సావిత్రమ్మతో పాటు తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో సమగ్ర వివరాలు సేకరించాలి

- కలెక్టర్ బీఎం.సంతోష్



నవతెలంగాణ-జోగులాంబ గద్వాల

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, రేషన్ కార్డు లబ్ధిదారుల ఎంపిక కోసం క్షేత్రస్థాయి పరిశీలనలో సమగ్ర వివరాలు సేకరించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు ఆదేశించారు. శనివారం ఐజా తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, రైతు భరోసా, రేషన్ కార్డుల జారీ తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను నిశితంగా పరిశీలన జరిపారు. అర్హులైన లబ్ధిదారులను ఏ ప్రాతిపదికన గుర్తిస్తున్నారు. ఏయే అంశాలను పరిగణలోకి తీసుకుంటున్నారు. సేకరించిన అంశాలను రిజిస్టర్లలో క్రమపద్ధతిలో నమోదు చేస్తున్నారా? లేదా అని తనిఖీ చేసిన కలెక్టర్, అధికారులకు కీలక సూచనలు చేశారు. ప్రతీ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ఫీల్డ్ వెరిఫికేషన్ వేగంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరిస్తూ సమగ్ర వివరాలను సేకరించాలని, ఆధార్ కార్డు, ప్రజాపాలన దరఖాస్తులు, సామాజిక ఆర్థిక సర్వే వివరాలతో క్షేత్రస్థాయి పరిశీలన వివరాలను సరిచూసుకోవాలన్నారు. రైతు భరోసా పథకానికి సంబంధించి నలా కన్వర్షన్, భూసేకరణ,లే అవుట్, వ్యవసాయానికి యోగ్యంగా లేని భూములను సర్వే నెంబర్ల వారీగా పరిశీలించాలని, భూ భారతి (ధరణి) పోర్టల్, గూగుల్ మ్యాప్‌ల ఆధారంగా వాస్తవ వివరాలను నిర్ధారణ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. డిజిటల్ సంతకం ఉన్న పట్టా పాస్ బుక్కులకు సంబంధించి కూడా సదరు భూములలో పంటలు సాగు చేస్తున్నారా లేదా అన్నది క్రాప్ బుకింగ్ వివరాల ఆధారంగా పరిశీలన చేయాలన్నారు. వ్యాపార, వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న భూములను క్షేత్రస్థాయిలో గుర్తించి పూర్తి వివరాలను నమోదు చేసుకోవాలని, వాటిని సంబంధిత పోర్టల్‌లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందని సూచించారు. సేకరించిన వివరాలను వెంటదివెంట తప్పులు లేకుండా క్రమపద్ధతిలో రిజిస్టర్లలో నమోదు చేసుకోవాలని, తద్వారా డేటా ఎంట్రీ సమయంలో పొరపాట్లకు అవకాశం ఉండదన్నారు. అనంతరం ఐజా మండలంలోని సర్వే నంబర్లు 913, 930, 518, వడ్డేపల్లి శివారులోని సాగు చేయని భూములను స్వయంగా పరిశీలించారు. కిష్టాపురం గ్రామంలోని పంచాయితీ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసి, కొత్త రేషన్ కార్డుల కోసం అర్హులైన కుటుంబాలను గుర్తించే సమ యంలో, పాత కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు లేకుండా క్షుణ్ణంగా పరిశీలన జరపాలని అన్నారు. రేషన్ కార్డులలో పేర్ల తొలగింపుతో పాటు కొత్త పేర్లను చేర్చడం వంటివి కూడా చేయాల్సి ఉన్నందున దరఖాస్తుదారుని కుటుంబం లోని సభ్యులందరి వివరాలను సేకరించాలని తెలిపారు. ఎలాంటి గందరగోళం, తప్పిదాలకు ఆస్కారం లేకుండా క్షేత్ర స్థాయి పరిశీలన ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అర్హుల జాబితాల రూపకల్పనలో ఏవైనా సందేహాలు ఉంటే అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసిల్దార్లు జ్యోతి, ప్రభాకర్, ఎంపీడీఓ వెంకటయ్య, జిల్లా పంచాయతీ అధికారి శ్యాంసుందర్, పౌరసరఫరాల శాఖ అధికారి స్వామికుమార్, ఆర్ఐలు, ఏఈఓలు, పంచాయతీ సెక్రెటరీలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ యోగ్యం కానీ భూములను గుర్తించండి : కలెక్టర్



వ్యవసాయానికి యోగ్యంగా లేని భూములను గుర్తించి వారిని రైతు భరోసా పథకానికి అనర్హులుగా గుర్తించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు ఆదేశించారు. శనివారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్‌లో రైతు భరోసా పథకం అమలుపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, మండలాల వారీగా వ్యవసాయ భూములు, సాగు చేయలేని భూముల విస్తీర్ణం, వాటి గుర్తింపు విధానాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతు భరోసా పథకానికి సంబంధించి 21 నుంచి 24 వరకు నిర్వహించే గ్రామసభలు పక్కాగా జరిగే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సాగు జరగని భూములను క్షేత్రస్థాయిలో గుర్తించి, ఆ భూములను రైతు భరోసా పథకానికి అనర్హులుగా ప్రకటించాలని అధికారులకు సూచించారు. చెరువులు, పౌల్ట్రీ ఫారమ్‌లు ఉన్న భూములను గుర్తించి వాటిని తొలగించాలన్నారు. గ్రామ పటాలు, కాడాస్ట్రియల్ పటాల ఆధారంగా భూములను సమర్థవంతంగా గుర్తించాలన్నారు. ఈ సర్వేలో నలా కన్వర్షన్ భూములకు ప్రొసీడింగ్స్ నమోదు చేయాలి. భూ సేకరణ చేసిన భూములకు ఫైల్ నంబర్లు ఉండాలి. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు లేదా లేఔట్లు ఉన్న భూములను వ్యవసాయేతర భూములుగా పరిగణించాలని, రాళ్లు, రప్పలు ఉన్న భూములకు ఫీల్డ్ విజిట్ నిర్వహించి, అవి రైతు భరోసా పథకానికి అనర్హమైన భూములుగా గ్రామ సభలో వివరించాలని అధికారులకు ఆదేశించారు. సంక్షేమ పథకాల అమలును ప్రారంభించనున్న నేపథ్యంలో మండలస్థాయి అధికారులందరూ నిబద్ధతతో పనిచేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ, ఆర్డీఓ శ్రీనివాస రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, ఏడీఏ సంగీత లక్ష్మి, అన్ని మండలాల తహసీల్దార్లు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అధికారులు తయారు చేసిన జాబితాలు ఫైనల్ కాదు

- స్పష్టం చేసిన జెడ్పీ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ
- వాటిలో పేర్లు లేవని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- అర్హులైన వారి పేర్లు గ్రామ సభల్లో చేర్చుతాం
- గ్రామ సభల్లో ఆమోదం పొందిన తర్వాతనే తుది జాబితాలు సిద్ధం చేస్తాం



నవతెలంగాణ-ధరూర్

రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కు సంబంధించి అధికారులు ప్రస్తుతం చూపుతున్న జాబితాలు ఫైనల్ కాదని జెడ్పీ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ స్పష్టం చేశారు. గ్రామసభల్లో అవసరమైన పేర్లను వాటిలో చేర్చి గ్రామ సభల ఆమోదం పొందిన తర్వాతనే తుది జాబితాలు తయారౌతాయని చెప్పారు. ఈ లోపుగా అధికారులు తయారు చేసిన జాబితాల్లో తమ పేర్లు లేవని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. గ్రామీణ పట్టణ ప్రాంతాలలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన లబ్ధిదారుల జాబితాలలో అనర్హుల పేర్లు, అర్హుల పేర్లు కనిపించడం లేదని పలు ప్రాంతాల నుంచి తన దృష్టికి ఫిర్యాదులు వచ్చాయని సరితమ్మ తెలిపారు. అధికారులు తయారుచేసిన జాబితాలో కొన్నిచోట్ల ఒకే రాజకీయ వర్గానికి చెందిన వారి పేర్లు కూడా ఉన్నాయని తమకు ఫిర్యాదులు అందాయన్నారు. అయితే ప్రస్తుతం అధికారులు తయారు చేసిన ఈ జాబితాలు ఫైనల్ కాదని ఈనెల 21 నుంచి 25 వరకు జరగనున్న గ్రామసభల్లో లబ్ధిదారుల తుది జాబితాలు తయారవుతాయని తెలిపారు. గ్రామసభలలో అధికారులు తయారుచేసిన జాబితాలను సమీక్షించి వాటిలో నుంచి అనర్హుల పేర్లను తొలగించి అర్హులైన వారి పేర్లను జాబితాలో చేర్చడం జరుగుతుందని వివరించారు.ఈవిధంగా గ్రామ సభల్లో సమీక్షించి ఆమోదించిన జాబితాలు మాత్రమే ఫైనల్ అని అందరు గుర్తించాలని సరితమ్మ కోరారు. ఈ లోపుగా అధికారులు తయారు చేసిన జాబితాలలో తమ పేర్లు లేవని ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇతర పథకాలు అందేలా అర్హులైన వారందరి పేర్లు జాబితాలలో ఉండేలా చూసే బాధ్యత తనదేనని చెప్పారు. జిల్లా ఇంచార్జి మంత్రి, పార్లమెంటరీ సభ్యుడితో కలిసి జాబితాలను చూసిన తర్వాతనే వాటిని ఆమోదించడం జరుగుతుందని సరితమ్మ వెల్లడించారు. అయితే అధికారులు ఎవరైనా తాము తయారు చేసిన జాబితాలు ఫైనల్ అనే తప్పుడు సంకేతాలు ఇస్తే అలాంటి అధికారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అన్ని అర్హతలు కలిగి ఉన్నా ఎంపిక కాని వారు ఎవరైనా ఉంటే అలాంటి వారు గద్వాలలోని సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తే అలాంటి వాటిని సరిదిద్దేలా చూస్తామని, నిజమైన అర్హులకు న్యాయం చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరితమ్మ హామీ ఇచ్చారు.

బాల కార్మికులతో పని చేయించడం నేరం

నవతెలంగాణ-జోగులాంబ గద్వాల

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా ఆపరేషన్ స్మైల్ -XI కార్యక్రమంలో భాగంగా సంబంధిత శాఖల సమన్వయంతో రెండు టీంలుగా నిర్వహిస్తూ డ్రాప్ అవుట్ పిల్లలకు వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చినట్లు జిల్లా సంక్షేమ అధికా రి సునంద శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15న టీం-ఏ గట్టు మండలంలో 10 మంది పిల్లల్ని, టీం-బి కేటిదొడ్డి మండలంలో 14 మంది పిల్లల్ని, 16వ తేదీన టీం-ఏ ధరూర్ మండలంలో 22 మంది పిల్లల్ని, టీం-బి మల్దకల్ మండలంలో 20 మంది పిల్లల్ని, 17వ తేదీన టీం-ఏ ఐజ మండలంలో 8 మంది పిల్లల్ని, టీం-బి వడ్డేపల్లి మండలంలో 9 మంది పిల్లలను మూడు రోజు లలో బాలురు 61, బాలికలు 22, మొత్తం 83 మంది పిల్లల ఇండ్లను సందర్శించి వారందరికి బడికి వెళ్లి చదువుకోవాలని కౌన్సిలింగ్ ఇచ్చి బడికి వెళ్లే విధంగా చేయడం జరిగిందని ఆమె తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు టీమ్లను ఏర్పాటు చేసి జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించి పిల్లలు పాఠశా లలో చదువుకునేలా క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

కాలుష్యమమైన ఇండోర్ స్టేడియం

- ఫిర్యాదు చేసిన పట్టించుకోని వైనం

నవతెలంగాణ-జోగులాంబ గద్వాల

జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియం కాలుష్యమయం అయినట్లు ప్రజా సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో జిల్లా స్థాయి అధికారుల మాటలు కూడా ఇక్కడ చెల్లవని ఇక్కడ నియంత పాలన నడుస్తుందని ప్రజల సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. జిల్లా కేంద్రంలో నడిబొడ్డున చింతలపేట దగ్గరి ఇండోర్ స్టేడియంలో అనంత ఫంక్షన్ హాల్ వారు ఎక్సాస్ట్ ఫ్యాన్స్ పెట్టడం వలన వాకర్స్‌కి, క్రీడా కారులకు ఇబ్బంది కలుగుతున్నదని, అక్కడే కొత్త బావి కబ్జాకు గురైన విషయాన్ని కూడా స్థానిక కలెక్టర్, ఎంఎల్ఏ, మున్సిపల్ చైర్మన్, కమిషనర్ కు అర్జీలు ఇచ్చిన ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోవాలేదని, అనంత ఫంక్షన్ హాల్ నుంచి వచ్చే విషవాయులు వాకర్స్‌తో పాటు అక్కడ క్రీడలకు ఇబ్బందిగా ఉందని, ఇండోర్ స్టేడియంకి సంబంధించిన కమర్షియల్ రూమ్స్ కూడా రాజకీయ నాయకులు ఎవ్వరికి కిరాయికి ఇవ్వకుండా అడ్డగిస్తున్నారని ఈ విషయాలను పై అధికారులకు తెలిపిన స్పందించడం లేదని ఇప్పటికైనా కలెక్టర్ స్పందించాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్, వాకర్స్ అసోసియేషన్, పౌర హక్కుల సంఘం, సీపీఐ వివిధ ప్రజా సంఘాల నాయకులు కోరినట్లు తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ శంకర ప్రభాకర్ తెలిపారు.

ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



నవతెలంగాణ-నారాయణపేట

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలను నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలో టిడిపి పార్లమెంటు నియోజకవర్గ హడ్ హాక్ కమిటీ మెంబర్ కందన్ పల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ రాములు యాదవ్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాములు యాదవ్ మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ స్థాపించిన 9 నేలలకె అధికారంలోకి వచ్చి పట్వారి వ్యవస్థను రద్దుచేసి తెలంగాణకు రెండవ స్వాతంత్రం తెచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ఎన్టీఆర్ తాలుకలను రద్దుచేసి మాండలిక వ్యవస్థను ఏర్పాటు చేసిన యుగపురుషుడు అన్న ఎన్టీఆర్ అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. రెండు రూపాయల కిలో బియ్యం 50 రూపాయలకే జనతా వస్త్రాలు అందించిన గొప్ప నాయకుడు అని అన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించి బడుగు బలహీన వర్గాలను చట్టసభలకు పంపించిన పార్టీ ఒకే ఒక్క తెలుగు దేశం పార్టీ అని, రాబోయే రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ ఒక కింగ్ మేకర్ గా కాబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొగులప్ప, ఈరన్న గౌడ్, తిమ్మా రెడ్డి, పి. రమేష్, నారాయణ గౌడ్, వెంకటప్ప, గజానంద్, బక్క నారాయణ, బక్క రాజు, శ్రీనివాస్, బి.నారాయణ, ఎస్. హనుమంతు, కే.శివ రాజ్, వీరన్న, తిప్పన్న, శ్రీనివాస్, మహమ్మద్, ఆసన్, కే. నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మల్దకల్ : మండల కేంద్రంలోని గాంధీ చౌక్ ఆవరణలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి నేడు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. మండల పార్టీ అధ్యక్షుడు బంగి గోవిందు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు ఎన్టీరామారావు పేదల కోసం బడుగు బలహీన వర్గాల కోసం అణగారిన వర్గాల కోసం తెలుగువాడి ఆత్మగౌరవం కోసం తెలుగుదేశం పార్టీని 1982 సంవత్సరంలో స్థాపించడం జరిగింది. కేవలం 9నెలల కాలంలో పార్టీని అధికారంలోకి రావడం జరిగింది. పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేసి నారు వృద్ధులకు వృద్ధాప పింఛన్లు మంజూరు చేసింది పక్కా గృహాలు నిర్మించడము జరిగింది జనాథావస్త్రాలు పంపిణీ చేశారు రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం అమలు చేశారు చలన చిత్ర పరిశ్రమలో పౌరాణిక చిత్రాల పాత్రలతో యావత్ ప్రపంచానికే దేవుడయ్యాడు అటువంటి యుగపురుషుడు ఎన్టీఆర్. కావున ఆ మహానుభావుడు పెట్టిన పార్టీలో వుంటూ ఆయన ఆశయాలను కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో తిమ్మప్ప, నడిపి సవారన్నా, ఎల్లప్ప, గజేంద్ర, తిరుమల్, రాముడు, నరసింహ, మల్లికార్జున్, రంగన్న, తదితరులు పాల్గొన్నారు.



సీఎం నోటితో మండలాన్ని ప్రకటింప చేస్తాం

- మాజీ డీసీసీ అధ్యక్షులు కే.శివకుమార్ రెడ్డి



నవతెలంగాణ-నారాయణపేట

సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ఆధ్వర్యంలో 16, 17, 18 మూడు రోజులపాటు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర నిర్వహించిన ధర్నా శిబిరానికి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ డీసీసీ అధ్యక్షులు కె.శివకుమార్ రెడ్డి వచ్చి ధర్నా శిబిరాన్ని సందర్శించారు. కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని వివిధ డిమాండ్లతో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా కుంభం శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ కోటకొండ గ్రామాన్ని నూతన మండల కేంద్రంగా ఏర్పాటు చేయడం అనేది న్యాయమైనదే. మండలానికి సరిపడా అన్ని అర్హతలు ఉన్నాయని, నేను స్వయంగా మండల ఉద్యమంలో పాల్గొన్నానన్నారు. మండలాన్ని ప్రకటించాల్సిన బాధ్యత మా పైన ఉన్నదని తెలిపారు. మీరు మాస్ లైన్ నాయకులు మమ్మల్ని కాంగ్రెస్ వారిని దూషిస్తే మనని మనం దూషించుకున్నట్లు ఉంటుందన్నారు. పేటలో మెడికల్ కళాశాల ప్రారంభోత్స వానికి వస్తున్న సీఎం రేవంత్ రెడ్డి నోటితో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డితో కలిసి కోటకొండ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటింప చేయిస్తామని హామీ ఇచ్చారు. దీంతో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ధర్నాను విరమించారు. మూడో రోజు ధర్నా శిబిరానికి టీపీటీఎఫ్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ టౌన్ నాయకులు ఆలేనూర్ రామకృష్ణ హాజరై ప్రారంభ ఉపన్యాసం చేశారు. ఈ ధర్నాకు బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బి.శ్రీనివాస్ ధర్నా శిబిరానికి మద్దతు తెలిపారు. మండల ఉద్య మంలో ఎలాంటి పోరాటాలకైనా మేము కోటకొండ మండల ఉద్యమానికి మా సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి బి.రాము, డివిజన్ కార్యదర్శి కె.కాశీనాథ్, మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్, వైస్ చైర్మన్ కే.హనుమంతు, ఆర్టీఏ మేంబర్ రాజేష్, వెంకటేష్ గౌడ్, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా నాయకులు బి.యాదగిరి, విజయలక్ష్మి, కోటకొండ గ్రామ ప్రజలు మాస్‌లైన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నమ్మదగ్గ తెలుగు దినపత్రిక
5
ఉమ్మడి మహబూబ్‌నగర్
ఆదివారం జనవరి 19. 2025 www.navatelangana.com

గురుకులాలను పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ బిజినేపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా వసతి, విద్య బోధన చేపట్టిన గురుకుల విద్యాలయాలను పేద విద్యార్థులు సద్వి నియోగం చేసుకోవలని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ ఉపాధ్యాయులు కోరారు. బిజినేపల్లి గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ సుమతి, ఆదేశాల మేరకు మండలంలోని గుడ్లనర్వ కారుకొండ, ఆర్ అండ్ ఆర్ కాలనీల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం గురుకుల విద్యాలయాల్లో ప్రవేశాలు పొందేందుకు నిర్వహించే కామన్ ఎంట్రన్స్ టెస్టె విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు వారు తెలిపారు. ప్రభుత్వం గురుకులాల్లో చేరే. విద్యార్థులకు అన్ని వసతులతో కూడిన భవనం, నాణ్యమైన భోజనం, నిష్ణాతులైన ఉపాధ్యాయులతో విద్యా బోధన, ల్యాబ్, క్రీడలు ఉంటాయని అన్నారు. గురుకులాల్లో చదివిన విద్యార్థులు ఉన్నత విద్యాభ్యాసంలో రాణించి ఉన్నతస్థాయికి ఎదిగారని వివరించారు. ఐదవ తరగతి ప్రవేశ పరీ క్షతో పాటు ఇతర తరగతుల్లో ఉన్న ఖాళీలల్లో ప్రవేశాలు కల్పించేందుకు పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రవేశ పరీక్ష రాసేందుకు దరఖాస్తులు ఫిబ్రవరి 1 వరకు సమర్పించాలని సూచించారు. ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 23న నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వ నిగిళ్ల ఆంజనేయులు, యాదయ్య, శంకర్, రాజేంద్రప్రసాద్ ఉన్నారు.

పశువులను వ్యాధులనుంచి రక్షించాలి : డాక్టర్



నవతెలంగాణ- తాడూర్

పశువులకు వివిధ వ్యాధులు రాకుండా రక్షించుకోవాలని వెటర్నరీ మండల వైద్య అధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. తాడూరు మండల పరిధిలోని ఎట్టిదారిపల్లి గ్రామంలో శనివారం జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మహబూబ్‌నగర్ వారి ఆధ్వర్యంలో పశువులకు ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పశువులకు గర్భకోశ నివారణ చికిత్సలు నిర్వహించారు. సకాలంలో ఎదకు రాకపోవడం చూడి నిల్వకపోవడం వంటి వ్యాధులకు చికిత్సలు చేశారు. దూడలకు నట్టల మందు నివారణ మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ రాజేష్ కుమార్ , గోపాలమిత్ర ,సూపర్వైజర్ రవి గౌడ్ ,గోపాల మిత్రులు పర్వతాలు, జగత్ రెడ్డి, ఆనంద్ ,గోపాల్ , రైతులు తదితరులు పాల్గొన్నారు

మంగనూరులో ప్రత్యేక రక్త పరీక్షలు



నవతెలంగాణ- బిజినేపల్లి

మండల పరిధిలోని లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది ద్వార మంగనూరు గ్రామంలో శనివారం ప్రత్యేకంగా రక్త పరీక్షలు,ప్రత్యేక శిబిరాల ద్వారా ఆరోగ్య సిబ్బందితో నిర్వహిస్తున్నట్లు లట్టుపల్లి వైద్యాధికారి డాక్టర్ టి. ప్రసన్న తెలిపారు.లట్టుపల్లి గిరిజన తండాలు,గంగారం, మంగనూరు గ్రామంలోని ఎస్సీ కాలనీలో గ్రామస్తులకు ప్రత్యేకంగా సికిల్ సెల్ రక్త పరీక్ష నిర్వహించి గుర్తింపు కార్డును ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈప్రాంతం వారు తప్పని సరిగా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు.సికిల్ సెల్ రక్తపరీక్ష ద్వారా శరీరంలోని వ్యాధి ఉన్నదా లేదా తెలుసుకొని సంబంధిత చికిత్సలు ఉచితంగా అందజేయనునట్టు తెలిపారు. గిరిజనులు ,గ్రామస్తులు తప్పనిసరిగా రక్త పరీక్షకు వచ్చే సమయంలో ఆధార్ కార్డు ఫోన్ నెంబర్ తీసుకొని వచ్చి చేయించుకోవాలని సూచించారు.ఈరక్త పరీక్షలు వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ఉచితంగా చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యులు డాక్టర్ మేఘనా రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ రామకృష్ణ,మహిళ ఆరోగ్య కార్యకర్త జ్యోతి, ఆశా కార్యకర్తలు బి శారద,కృష్ణవేణి, నాగమ్మ,బాలమని,అనిత పాల్గొన్నారు.

కల్వకోల్‌లో టీ.బీముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం

- సి.హెచ్.ఓ.వెంకట శ్రీనివాస్

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

భారత్ అభియాన్ 100 రోజుల టీ.బీ పేషెంట్లకు టీ.బీ పేషంట్ల గుర్తింపు భాగంలో మండల పరిధిలోని కల్వకోల్ గ్రామంలో శనివారం సిహెచ్ఓ ఆధ్వర్యంలో గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టీ.బీ పరీక్షలు నిర్వహించారు. పేషంట్లను గుర్తించినట్లు సిహెచ్ఓ వెంకట శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే టి.బి పేషెంట్లకు అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు. 15 మంది ని టి.బి పేషెంట్ల అనుమానిత రోగుల శ్యాంపిల్లను సేకరించ డం జరిగిందని ఇట్టి జిల్లా ఆరోగ్య కేంద్రానికి పరీక్ష నిమిత్తం పంపించామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో టీబీ సూపర్వైజర్ ముక్తార్ అహ్మద్, ఏఎన్ఎం వెంకటమ్మ, సుజాత, అశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష



నవతెలంగాణ-బిజినేపల్లి

పట్టెం జవహర్ నవోదయ విద్యాలయ లో ఆరవ తరగతి లో ప్రవేశానికి శనివారం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ప్రవేశ ఎంపిక పరీక్ష ప్రశాంతంగా నిర్వహించారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని 27 పరీక్షా కేంద్రాలలో పరీక్షను నిర్వహించగా 80.74శాతం విద్యార్థులు హాజరయ్యారు మొత్తం 6602 మంది దరఖాస్తు చేసుకోగా 5331 మంది హాజరయ్యారు. అన్ని కేంద్రాలలో కలిపి 1271 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు.ఉమ్మడి జిల్లాలోని వివిధ జిల్లాల విద్యాశాఖాధికారులు, కలెక్టర్లు నియమించిన తనిఖీ అధికారులు, నవోదయ అధికారులు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. వివిధ జిల్లాల పోలీసు శాఖ బందోబస్తు ఏర్పాటు చేయగా, వివిధ జిల్లాల వైద్య ఆరోగ్య శాఖల ఆద్వర్యంలో ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు, పొరపాట్లకు తావివ్వకుండా పరీక్షను నిర్వహించారు.

ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



నవతెలంగాణ-అచ్చంపేట

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని అచ్చంపేటలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెదేపా పార్లమెంట్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు వేపూరి వెంకటరమణ మాట్లాడారు. రాజకీయాలకు ఎన్టీఆర్ స్ఫూర్తి అని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్న సందర్భంలో గ్రామీణ ప్రాంత పేదల కోసం రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని ప్రారంభించి పేదల ఆకలి తీర్చారన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో పట్టణం టీడీపీ అధ్యక్షులు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు తిరుపతయ్య, మండల జనరల్ సెక్రెటరీ పాండు, ఎస్టీ సెల్ అధ్యక్షులు కొర్ర బాల్య, సీనియర్ నాయకుడు కృష్ణయ్య, బుగ్గయ్య గౌడ్, తిరుపతయ్య తదితరులున్నారు.

కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ ఎన్టీఆర్ అభిమానులు, బాలకృష్ణ అభిమాన సంఘం వారు ప్రజారత్న ప్రపంచ నటుడు ఎన్టీఆర్ 29వ వర్ధంతిని పురస్కరించుకొని కొల్లాపూర్‌లో ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు అర్పించారు. కార్యక్రమంలో సురేందర్ సింగ్, ఎండి.ఖాదర్ పాషా, గోవింద్ గౌడ్, గోపి, బి.కురుమయ్య, లక్ష్మణ్ గౌడ్, రాజేందర్ సింగ్, మధు, శ్రీనివాసులు,





బాలయ్య, భాస్కర్, నిరంజన్, రాము శెట్టి, జూనియర్ ఎన్‌టీఆర్ అభిమాన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మల్లికార్జున్, బాలకృష్ణ, ఎల్లస్వామి, నరసింహ, సుదర్శన్ గౌడ్, జయరాం తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లి : మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో శనివారం ఎన్టీఆర్ 29వ వర్ధంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు ఆర్పించారు. కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు కటికె సుల్తాన్ జీ, టీడీపీ నాయకులు రాంకిషన్, సింగోటం, నరేందర్, రాజేష్, మధు, రాము, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే కసిరెడ్డి జన్మదిన వేడుకలు

- అభిమానుల శుభాకాంక్షల వెల్లువ

నవతెలంగాణ-తలకొండపల్లి

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పుట్టినరోజు సందర్భంగా తలకొండపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఘనంగా నిర్వహించారు. అభిమానులు ఎమ్మెల్యేను శాలువాలతో ఘనంగా సన్మానించి, కేక్ కట్ చేసి, తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అభిమానులు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డిని అభిమానులు కారుపై ర్యాలీ నిర్వహించారు. కార్యకర్తలకు, అభిమానులకు, పట్టణ ప్రజలకు అభివాదం తెలుపుతూ ముందుకు సాగారు. చౌరస్తా వరకు సెంటర్లలో ఫ్లెక్సీ లు, కట్‌అవుట్‌లు కట్టి వారి



అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రజలు తనపై చూపించిన అభిమానానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. తన పుట్టిన రోజున అన్నదానం, వైద్య శిబిరాలు, పండ్లు పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించిన అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు డోకుర్ ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ భగవాన్‌రెడ్డి, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్, రాష్ట్ర కిసాన్ సెల్ నాయకులు మోహన్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ అంజయ్యగుప్తా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రేణు రెడ్డి, డేవిడ్, శేఖర్‌రెడ్డి, విజేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్, డీసీసీ కార్యదర్శి రవీందర్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ, యూత్ కాంగ్రెస్ నాయకులు శీను, సురేష్, రమేష్ నాయక్, యాదగిరి, నరసింహ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ది రైతు దీక్ష భూటకం

- పదేండ్లలో తెలంగాణను దోచుకుతిన్న బీఆర్ఎస్ శ్రేణులు
- కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి పామెన బీంభరత్

నవతెలంగాణ-షాబాద్

షాబాద్‌లో బీఆర్ఎస్ నిర్వహించిన రైతుదీక్ష భూటకమని కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి పామెన భీంభరత్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన రైతు దీక్ష సభాస్థలాన్ని కాంగ్రెస్ నాయకులు శనివారం పరిశుభ్రం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మిగులు బడ్జెట్‌గా ఉన్న ప్రత్యేక తెలంగాణను పదేండ్లలో రూ.7లక్షల కోట్లు అప్పుల పాలు చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 15 నెలల్లోనే మహిళలకు ఉచిత బస్సు, రూ.500 వంటగ్యాస్, 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 60వేల ఉద్యోగ అవకాశాలు ఇచ్చినట్టు తెలిపారు. వరంగల్ డిక్లరేషన్ రాహుల్ గాంధీ ఇచ్చిన హామీమేరకు రూ.2లక్షల వరకు రైతు రుణమాఫీ చేశామన్నారు. గతంలో కేసీఆర్ గుట్టలకు, వెంచర్లకు, రోడ్లకు రైతుబంధు వేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈనెల 26న పంటలకు ఆమోద యోగ్యమైన భూములకు రైతుబంధు వేయనున్నట్టు తెలిపారు. బీఆర్ఎస్ పదేండ్ల కాలంలో చేవెళ్ల డివిజన్‌లో ఒక్క డబల్‌బెడ్రూం ఇళ్లు కూడా అమలు చేయలేదని విమర్శించారు. చందనవెల్లి, సీతారాంపూర్ పరిశ్రమల హబ్ పేరిట రైతుల వద్ద నుంచి భూములను గుంజుకొని పెద్దపెద్ద వారికి ఎక్కువ ధరలకు అమ్ముకున్నారని ఆరోపించారు. కేంద్రప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన నల్ల చట్టాలకు బీఆర్ఎస్ పార్టీ మద్దతు పలికిందన్నారు.



షాబాద్‌లో నిర్వహించిన రైతు ధర్నా ఒక బూటకమని, ఇక్కడ రైతులు తిరగబడ్డారని అన్నారు. డబ్బులు చెల్లించి దీక్షాభిరానికి ప్రజలను తీసుకువచ్చారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ ఈ ఫార్ములా కేసులో జైలుకు పోవడం ఖాయమన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలు అమలు చేసి తీరుతామన్నారు. ఇప్పటి వరకు చేవెళ్ల నియోజకవర్గంలో రూ. 8 కోట్లు మంజూరైనట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్దార్‌నగర్ ఏఎంసీ చైర్మెన్ పీసరి సురేందర్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీసతీష్, డీసీసీ ప్రధానకార్యదర్శి భార్గవ్‌రాం, మండల పర్కింగ్ ప్రెసిడెంట్లు మంగలి చెన్నయ్య, పామెన నర్సింలు, ఏఎంసీ డైరెక్టర్ అత్తర్ పాషా, నాయకులు రాంరెడ్డి, చల్లా మాదవరెడ్డి, పీసరి వెంకటరెడ్డి, అస్మత్ పాషా, పెంటారెడ్డి, ఆల్లీ, మాజీ ఎంపీటీసీలు చెన్నయ్య, అశోక్, మల్లేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలకు తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్‌టీఎల్‌ను ధ్వంసం చేస్తే ఖబర్దార్ అంటున్న హైడ్రా

- ఎఫ్‌టీఎల్‌ను ధ్వంసం చేయడం చట్టరీత్యా నేరం
- కాకునూరు పోచమ్మ చెరువులో మట్టిని పోసిన ఎఫ్‌టీఎల్ స్థలాన్ని పరిశీలించిన ఇరిగేషన్ అధికారులు
- మట్టిని తొలగించేందుకు నాలుగు రోజుల గడువు
- నవతెలంగాణ కథనానికి స్పందించిన అధికారులు



నవతెలంగాణ-కేశంపేట

చెరువుల జోలికి గాని, అందులో ఉన్న ఎఫ్‌టీఎల్ ప్రాంతాన్ని గాని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హైడ్రా అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఎఫ్‌టీఎల్‌ను ధ్వంసం చేయడం చట్టరీత్యా నేరమని అధికారులు తెలుపుతున్నారు. అయినా కొందరు బడాబాబులు చెరువులను అక్రమించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. శుక్రవారం నవతెలంగాణ పత్రికలో 'ఎవరితో నాకేంటి నా పనికి అడ్డు ఎవరూ..?' అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. శనివారం కాకునూర్ పోచమ్మ చెరువులో మట్టిని పోసిన ఎఫ్‌టీఎల్ స్థలాన్ని అధికారులు పరిశీలించారు. పోసిన మట్టిని వెంటనే తొలగించాలని ఆదేశించారు. లేదంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మట్టిని తరలించేందుకు నాలుగు రోజులు గడువు ఇస్తున్నట్టు సదరు వ్యక్తికి అధి కారులు తెలిపారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలించి చెరువులను ధ్వంసం చేయడం చట్టరీత్యా నేరమన్నారు. పోసిన మట్టిని తొలగించాలని సదరు వ్యక్తికి సూచించారు. ఇటువంటి చర్యలు ఎవరూ చేపట్టిన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మరికల్ గ్రామంలో రైతు భరోసా సర్వే

- తహసీల్దార్ జె.కె మోహన్



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలలో భాగంగా శనివారం మండల పరిధిలోని మరికల్ గ్రామంలో రైతు భరోసా సర్వే కార్యక్రమంను చేపట్టడం జరిగిందని మండల తాసిల్దార్ జె.కె మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సర్వే లో భాగంగా గ్రామంలోని వెంచర్లు,గోదాములు,రైస్ మిల్లులు,కోళ్ల ఫారం లు,గుట్టలు,కెనాల్ కాలువలు మొదలగు వాటిని గుర్తించడం జరిగిందని ఆయన తెలిపారు. ఇలాంటి వాటికి రైతుబంధు వేయకుండా మిగతా పంట పొలాలకు రైతుబంధు వేయుటకు సర్వే చేయడం జరిగింది ఆయన తెలిపారు. కార్యక్రమంలో, గిర్ధావరి వెంకటేష్, సర్వేయర్ బాబు మాజీ సర్పంచ్ పుట్ట కృష్ణవేణి రాములు, శ్రీకాంతాచారి, అలాదిన్, లచ్చ గౌడ్, బొల్లె నరసింహ, షబ్బీర్, కావలి చిన్నకోట య్య, కొల్లె ఈశ్వర్, కాకం అశోక్, కాకం రాముడు, కావాలి రమేష్, మనమోని రాములు తదితరులు పాల్గొన్నారు.

కోటకొండను మండలంగా ప్రకటించాలి

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి
- బీఎస్పీ నారాయణపేట జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్

నవతెలంగాణ -ధన్వాడ



నారాయణపేట మండలంలోని అతి పెద్ద గ్రామమైన కోటకొండ ను మండల కేంద్రంగా ప్రకటించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో గత మూడు రోజులు జరుగుతున్న ధర్నాకు బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్పీ) పార్టీ తరపున హాజరై అన్ని అర్హతలు ఉన్నా కోటకొండ ను మండలంగా ప్రకటించే వరకు మీరు సాగిస్తున్న ఉద్యమానికి పార్టీ ఎల్లవేళల మద్దతు ఉంటుందని అన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో నారాయణ పేట బహిరంగ సభకు వచ్చిన రేవంత్ రెడ్డి స్వయంగా హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం కోటకొండ గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ,ఎమ్మెల్యేని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సోషల్ మీడియా ఇంచార్జ్ అశోక్, బీఎస్పీ నాయకులు అజయ్, శివ, పాల్గొన్నారు

ఆదాయంలో సగభాగాన్ని ఆలయ అభివృద్ధికి కేటాయించాలి



మల్దకల్ : మండల కేంద్రంలో స్వయంభుగా వెలిసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా భక్తులు స్వామివారికి హుండీ ద్వారా వివిధ కానుకలు డబ్బులు సమర్పించారని దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు తెలిపారు.స్వామి వారి హుండీ లెక్కింపు లో భాగంగా ఆయన మీడియాతో మాట్లాడారు. హుండీ ద్వారా వచ్చిన ఆదాయంలో 50శాతం డబ్బులు ఆలయ అభివృద్ధికి కేటాయించాలని కోరారు. స్వామి వారి హుండీ ఆదాయం సుమారు 26 లక్షలు వచ్చిందన్నారు. వచ్చిన ఆదాయాన్ని మొత్తం ప్రభుత్వమే తీసుకెళ్తుందని, దీంతో ఆలయ అభివృద్ధికి కుంటిపడుతుందని తెలిపారు. కేవలం దాతల సహకారంతోనే ఆలయ అభివృద్ధి జరుగుతుందని, ప్రభుత్వం స్పందించి స్వామివారి హుండీ ద్వారా వచ్చిన ఆదాయంలో సగభాగం ఆలయ అభివృద్ధికి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఇక్కడ స్వయంభుగా వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారిని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కసారి దర్శించుకోవాలని కోరారు.